లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం
తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు
రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు,
మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్ల,
ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు
సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్,
పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:35 శనివారం 4-4-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# దేశానికి ఫ్యూచర్ సిటీ
# అమరావతి

- వైసీపీ నాశనం చేస్తే -మేం శాసనం చేశాం
- దేశమంతా మద్దతిస్తే వైసీపీ ఒక్కటే వ్యతిరేకించింది
- పార్లమెంటులో చేసిన చట్టాన్ని గౌరవించరా?
- వైసీపీకి రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలంటే లెక్కలేదు
- ఇక అమరావతిని ఎవరూ మార్చలేరు,కదల్చలేరు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, ఏప్రిల్ 3:లక్ష్యం న్యూస్:-**
ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్దత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని వ్యాఖ్యానించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం, రాజధాని ఏర్పాటు, అమరావతి ఎంపిక, వైసీపీ కుట్రలు, రాజధాని రైతుల ఉద్యమం, అసెంబ్లీ, మండలిలో జరిగిన పరిణామాలు, న్యాయ పోరాటం, రాజధాని పునర్నిర్మాణం వంటి అంశాలను సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఒక్క పార్టీ మినహా దేశంలోని పార్టీలన్నీ రాజధానికి అండగా నిలిచాయి. లోక్ సభ, రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తూ 50 పార్టీలు ఉంటే వాటిల్లో వైసీపీ మినహా అన్ని పార్టీలు అమరావతికి మద్దతు ఇచ్చాయి. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్దత వస్తుంది. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు. లోక్ సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్ పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కృతజ్ఞతలు. రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగతంగా భిన్నాభిప్రాయాలున్నా అన్ని పార్టీలు సహకారం ఇచ్చాయి. కొందరికి రాష్ట్రం గురించి తెలియదు.. ఈ రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు...కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్దత కల్పించే బిల్లుకు సహకరించాయి. అనుకూలంగా ఓటేశాయి. కానీ ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు ఈ రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే... వైసీపీ మాత్రం మరోవైపు నిలిచింది. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించింది. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు సహకరిస్తాయి. కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో జగన్ సూచనల మేరకు వైసీపీ ఎంపీలు వ్యవహరించారు. అమరావతి నాశనమై పోయినా పర్వాలేదనుకున్నారు. కానీ మనం దానిపై శాసనం చేసుకున్నాం. కేంద్ర ప్రభుత్వ రాజ ముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాయి. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు."అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

### ప్రతీ ఇటుకా పేర్చుకుంటూ వచ్చాం...

"విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లోనూ భావోద్వేగాలు ఉన్నాయి. చాలా అంశాలకు పరిష్కారం చూపకుండానే విభజన జరిగింది. ఆర్థిక కష్టాలు, రాజధాని లేదు, వనరులు లేవు అన్నీ ఇబ్బందులే. అప్పాయింటెడ్ డే జూన్ 2 కంటే ముందే పోలవరం 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని కోరాను. రాజధాని లేకుండా విజయవాడకు వచ్చాం. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయంలో ఆఫీసు ఏర్పాటు చేసుకుని, బస్సులో బస చేసి కార్యకలాపాలు ప్రారంభించాం. శివరామకృష్ణన్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తే 46 శాతం మంది ప్రజలు విజయవాడ- గుంటూరు మధ్య రాజధానికి ఏర్పాటుకు అనుకూలమన్నారు. ఆ సంకల్పంలో భాగమే ఉత్తరాంధ్ర-దక్షిణాంధ్ర, రాయలసీమల మధ్య సమాన దూరంలో ప్రాంతాన్ని ఎంపిక చేశాం. కనెక్టివిటీ పరంగా, భౌగోళికంగా, చారిత్రత్మక ప్రదేశంగా రాజధానిగా ఎంపిక చేసి ప్రణాళికలు చేశాం. అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక, భూ సమీకరణ, సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశాం. సింగపూర్ ఒక్క పైసా తీసుకోకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చింది. పిలుపు ఇవ్వగానే 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలను ఇచ్చారు. ప్రభుత్వ భూమి కూడా కలిపితే 54 వేల ఎకరాలు అందుబాటులోకి వచ్చింది. అభివృద్ధిలో రైతులను కూడా భాగస్వాములను చేసేలా వినూత్నమైన ల్యాండ్ పూలింగ్ స్కీమ్ తెచ్చాం. తమ భవిష్యత్తు బాగుంటుందని రైతులకూ విశ్వాసం కలిగింది. జరీబు భూములిచ్చిన వారికి 450 కమర్షియల్, 1000 గజాలు రెసిడెన్షియల్ రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చాం. ప్రతీ ఏటా యాన్యుటీ కూడా రైతులకు ఇస్తున్నాం. భూమి లేని రైతులకు కూడా పెన్షన్లు అదనంగా ఇస్తున్నాం. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఇవన్నీ చేశాం. సిటీ రీజియన్ 56 మండలాలు, 8603 చదరపు కిలోమీటర్ల మేర, 117 చదరపు కిలోమీటర్ల క్యాపిటల్ సిటీని నిర్దేశించాం. సింగపూర్ మాస్టర్ ప్లాన్ తో నిర్మాణం ప్రారంభించేందుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. దేశంలో ఉండే పవిత్రమైన దేవాలయాలు, ప్రార్ధనా లయాల నుంచి మట్టిని, నదుల నుంచి నీటిని తెప్పించాం. ప్రధాని కూడా పార్లమెంటు నుంచి మట్టిని, యమునా జలాలను తీసుకువచ్చారు. పార్లమెంటు, యావత్ దేశం అంతా అండగా ఉంటుందనే ఆ మట్టిని, నీటిని తెచ్చినట్టు ప్రధాని చెప్పారు. 11 నెలల్లో సచివాలయం, అసెంబ్లీ భవనాలను నిర్మించాం. 2016 జూన్ నుంచే ప్రభుత్వ కార్యకలాపాలన్నీ అమరావతి నుంచే నిర్వహించాం. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశాం. నాలుగు ఆఫీసు భవనాలు నిర్మిస్తే రాజధాని అయిపోదు. భవిష్యత్ తరాలు శాశ్వతంగా రాజధాని ప్రాంతాన్ని వినియోగించుకోవాలి. ప్రపంచ శ్రేణి ఆర్కిటెక్టులను నియమించాం.

# యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకున్న నరేంద్ర మోదీ

**న్యూ ఢిల్లీ నుంచి**
సమాజంలో సామరస్యం మరియు కరుణ వెల్లివిరియాలని ఆకాంక్షగుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ యేసుక్రీస్తు చేసిన గొప్ప త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ శుక్రవారం సామరస్యం, కరుణ మరియు క్షమాగుణం వంటి ఉన్నతమైన విలువలను మరింతగా పెంపొందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీస్తు చూపిన మార్గం మానవాళికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరిలో సోదరభావం మరియు ఆశలు మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు. త్యాగం మరియు ప్రేమ అనేవి సమాజ పురోగతికి




మూలస్తంభాలని, ఆ విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. లోక కల్యాణం కోసం క్రీస్తు పడ్డ శ్రమను స్మరిస్తూ ఈ శుక్రవారం అందరూ శాంతియుత మార్గంలో పయనించాలని సందేశం ఇచ్చారు.

# గ్రూప్-1పై సుప్రీం తీర్పు స్వాగతిస్తున్నాం

హైదరాబాద్‌లక్ష్యం న్యూస్:- తెలంగాణ గ్రూప్-1 ఉద్యోగ నియామకాల లో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాను.. ఇది ఉద్యోగ నియామకాల పట్ల మా ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నాను అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు.కొలువుల కోసం ఏళ్లకు ఏళ్లు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు వెళ్లదీసిన గ్రూప్-1 ఆశావహులకు ఇది పెద్ద ఊరట. ప్రజా ప్రభుత్వం వచ్చీరావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసి ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా



యువతను భాగస్వాములను చేశాం. వారికి మరోసారి నా అభినందనలు. ప్రభుత్వ ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలోని క్రైస్తవ సోదరులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు

**హైదరాబాద్‌లక్ష్యం న్యూస్:-**
రాష్ట్రంలోని క్రైస్తవ సోదరులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు త్యాగం, ధైర్యాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు.యేసు ప్రభువు ప్రేమ, కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని అభిలషించారు. శాంతి, కరుణ సందేశాలతోపాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదర భావం ఇప్పటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రపంచానికి ప్రేమతత్వం బోధించిన దయామయుడు, శిలువపై యేసు క్రీస్తు త్యాగం మహోన్నతమైనదని 'గుడ్ ఫ్రైడే' సందేశం సందర్భంగా సీఎం వెల్లడించారు. యేసు క్రీస్తు త్యాగాలకు జ్ఞాపకంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు

# రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ గొంతు నొక్కే కుట్ర



**న్యూ ఢిల్లీ నుంచి**
రాజ్యసభ వేదికగా అమరావతికి వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకం అనే తప్పుడు సందేశం పంపించే కుట్ర జరిగిందని, సభలో తాను మాట్లాడుతుండగా టైం అయిపోయిందని 5 నిమిషాలకే మైకు కట్ చేయడంపై విచారణ జరిపించాలని పార్టీ ఎంపీలతో కలిసి ఆయన రాజ్యసభ ఛైర్మన్ ని కలిసి ఫిర్యాదు చేశారు. బిల్లులపై చర్చ సందర్భంగా 11 మంది సభ్యులున్న తమ పార్టీకి కనీసం 20 నిమిషాల సమయం వచ్చేదని, ఆ ప్రకారం తన స్పీచ్ ని రికార్డుల్లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అమరావతికి వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకం కాదని బిల్లులో ప్రత్యేక హోదా అంశాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా అమరావతికి భూములిచ్చిన రైతులకు జరుగుతున్న అన్యాయాలకు సమాధానం చెప్పకుండా బిల్లును ప్రవేశపెట్టడంపైనే తాము వ్యతిరేకించామని స్పష్టం చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**

అమరావతికి వ్యతిరేకం అనే తప్పుడు సందేశం పంపించే కుట్ర అమరావతి రాజధాని నిర్మాణానికి వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకం కాదు. రాజధాని ముసుగులో జరుగుతున్న విచ్చలవిడి దోపిడీకే వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకం. బిల్లులో ప్రత్యేక హోదా అంశాన్ని ఎందుకు చేర్చలేదని ప్రశ్నిస్తున్నాం. అర్థవంతంగా లేని బిల్లుకే మేము వ్యతిరేకమని లోక్ సభలో చెప్పాం, రాజ్యసభలో కూడా అదే చెబుతున్నాం. రాజ్యసభలో ఏపీ రాజధాని చట్టసవరణ బిల్లుపై చర్చ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ గొంతు నొక్కే కుట్ర జరిగింది. రాజ్యసభలో ఏడుగురు, లోక్‌సభలో నలుగురు సభ్యుల బలమున్న వైయస్ఆర్‌సీపీకి కేవలం 5 నిమిషాల సమయమే కేటాయించి

# విశాఖ తీరాన నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తారాగిరి
# : భారత్ సముద్ర శక్తికి సరికొత్త బలం





**న్యూ ఢిల్లీ నుంచి**
రక్షణ మంత్రి మాట్లాడుతూ ఈ యుద్ధనౌక భారతదేశం యొక్క పెరుగుతున్న సాంకేతిక సామర్థ్యానికి, స్వావలంబనకు మరియు అద్భుతమైన నౌకాదళ శక్తికి ప్రతీక అని అన్నారు. రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో బలమైన మరియు సమర్థవంతమైన నౌకాదళాన్ని నిర్మించడం అత్యంత అవసరం" అని అన్నారు.భారత నౌకాదళం మన జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన సముద్ర మార్గాలను, చోక్‌పాయింట్‌లను మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలను సురక్షితం చేస్తూ, తద్వారా భారతదేశాన్ని ఒక బాధ్యతాయుతమైన సముద్ర శక్తిగా నిలబెడుతోంది: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.
ప్రాజెక్ట్ 17 - ఎ తరగతికి చెందిన నాలుగవ యుద్ధనౌక అయిన ఐఎన్ఎస్ తారాగిరి , 2026 ఏప్రిల్ 3 న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టబడింది . ఆధునిక నౌకా నిర్మాణ కళకు ఒక అద్భుత నమూనా అయిన ఈ సరికొత్త యుద్ధనౌక , సుమారు 6,670 టన్నుల స్థానభ్రంశం కలిగి ఉంది . దీనిని వార్‌షిప్ డిజైన్ బ్యూరో రూపొందించగా , మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ , ఎంఎస్ఎంఈల సహకారంతో బహుళ ప్రయోజన కార్యకలాపాల కోసం నిర్మించింది . ఇది తన రాడార్ ఉనికిని గణనీయంగా తగ్గించుకోవడానికి అధునాతన స్టెల్త్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది , ఇది సవాలుతో కూడిన



వాతావరణంలో దీనికి అత్యంత శక్తివంతమైన ఆధిక్యతను ఇస్తుంది .75 శాతానికి పైగా స్వదేశీ సామగ్రితో , అతి తక్కువ సమయంలో నిర్మించిన ఐఎన్ఎస్ తారాగిరి , భారతదేశ నౌకా నిర్మాణ పరాక్రమానికి , బలమైన ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్యానికి ఒక అద్భుతమైన ఉదాహరణ . తన ప్రసంగంలో రక్షణ మంత్రి , ఐఎన్ఎస్ తారాగిరి కేవలం ఒక యుద్ధనౌక మాత్రమే కాదని , భారతదేశం యొక్క పెరుగుతున్న సాంకేతిక సామర్థ్యానికి , స్వావలంబనకు మరియు అమోఘమైన నావికా శక్తికి ప్రతీక అని అభివర్ణించారురాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ , " ఈ నౌక అధిక వేగంతో ప్రయాణించగలదు మరియు ఎక్కువ కాలం సముద్రంలో ఉండగలదు .

## పేద, మధ్యతరగతి ప్రజల సుఖవంతమైన,మెరుగైన
# ప్రయాణమే లక్ష్యం: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**- రైల్వే స్టేషన్లలో లేదా స్టేషన్ ప్రాంగణం వెలుపల ట్రాక్‌లను దాటడానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు బదులుగా, సౌకర్యవంతమైన మరియు సులభంగా చేరుకోగల రైల్వే వంతెనల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**న్యూ ఢిల్లీ నుంచి**
పేద , మధ్యతరగతి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని , మెరుగైన అనుభవాన్ని అందించడానికి రైల్వే కృషి చేస్తుంది . ఈ లక్ష్యం దిశగా మనమందరం కలిసికట్టుగా పనిచేద్దాం . దేశవ్యాప్తంగా ఉన్న అధికారులతో ఈరోజు జరిగిన సమీక్షా సమావేశంలో రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ఈ పిలుపునిచ్చారు . న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో ఈ సమావేశం జరిగింది గత సంవత్సర కాలంలో రైల్వే కుటుంబం చేసిన అద్భుతమైన పనికి అభినందనలు తెలుపుతూ రైల్వే మంత్రి సమావేశాన్ని ప్రారంభించారు . ఈ సంవత్సరం పనుల కోసం నూతన ఉత్సాహంతో కొత్త ప్రాధాన్యతలను నిర్దేశించుకోవాలని కూడా ఆయన వారిని కోరారు . గత సంవత్సరం రైలు ప్రమాదాలు చారిత్రాత్మకంగా తగ్గడం , రికార్డు స్థాయిలో సరుకు రవాణా జరగడం వంటివి దేశవ్యాప్తంగా రైల్వే ప్రతిష్టను మెరుగుపరిచాయని ఆయన పేర్కొన్నారు . పండుగల సమయంలో రైలు ప్రయాణానికి పెరిగిన డిమాండ్‌ను తీర్చడానికి అధికారులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడపడం ద్వారా సమర్థవంతంగా వ్యవహరించారని కూడా ఆయన తెలిపారు .రైల్వే స్టేషన్లు దేశ ప్రజలకు మన ముఖచిత్రం వంటివని రైల్వే మంత్రి నొక్కి చెప్పారు . అవి పరిశుభ్రంగా , చక్కగా ఉండాలి . దేశవ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ దిశగా శ్రద్ధగా పనిచేయాలి . అధికారులను ప్రోత్సహిస్తూ , గత దశాబ్ద కాలంలో రైల్వేల ఆధునీకరణ కోసం రికార్డు స్థాయిలో నిధులు కేటాయించబడ్డాయని రైల్వే మంత్రి అన్నారు . అందువల్ల , ఈ కేటాయింపులను సక్రమంగా వినియోగించుకుని , దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్ల రూపురేఖలను మార్చడం అధికారుల బాధ్యత . తమ తమ పని రంగాలకు కేటాయించిన



నిధులను స్టేషన్‌లో ప్రజా వినియోగ సౌకర్యాల అభివృద్ధికి ఖర్చు చేసేలా చూడాలి , తద్వారా సాధారణ రోజులలో స్టేషన్‌లో ప్రయాణికుల అనుభవాన్ని మరింత మెరుగుపరచవచ్చు పండుగల సమయంలో రద్దీని నియంత్రించడం , ప్రయాణికులకు ప్లాట్‌ఫారాలపైకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రవేశం కల్పించి , రైళ్లు ఎక్కడాన్ని సులభతరం చేయడం మా ప్రాధాన్యత . కేటాయించిన నిధులను ఈ దిశగా కూడా వినియోగించేలా అధికారులు చూడాలి . కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశం కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది . పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగవంతం చేయాలని రైల్వే మంత్రి నొక్కి చెప్పారు . ఇందుకోసం , అవసరమైతే , రాష్ట్ర ప్రభుత్వాల రెవెన్యూ , అటవీ శాఖలకు చెందిన అనుభవజ్ఞులైన విశ్రాంత అధికారుల అనుభవాన్ని కూడా వినియోగించుకోవాలి ప్రజల జీవనోపాధికి సంబంధించిన ఈ సున్నితమైన సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించాల్సిన అవసరం ఉందని రైల్వే మంత్రి పేర్కొన్నారు . ఇది దేశంలోని అనేక పట్టణ ప్రాంతాల్లో ఒక ప్రధాన సమస్య , దీనిని సకాలంలో పరిష్కరించాల్సిన అవసరం ఉంది . దేశవ్యాప్తంగా భూగర్భ రైల్వే వంతెనలను నిర్మించాలని గత సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై నేటి సమావేశంలో కూడా గణనీయంగా చర్చ జరిగింది . వీలైనప్పుడల్లా రైల్వే ట్రాక్‌లను దాటేందుకు భూగర్భ వంతెనలను నిర్మించాలని నిర్ణయించారు

# రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ గొంతు నొక్కే కుట్ర

(మొదటిపేజీ తరువాయి )

ఇద్దరు సభ్యులే ఉన్న టీడీపీకి మాత్రం ఒక్కొక్కరు పది నిమిషాల చొప్పున మాట్లాడే అవకాశం ఇచ్చారు. అమరావతి రాజధానికి వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకమనే తప్పుడు సందేశాన్ని ప్రజలకు పంపే విధంగా జరిగిన ఈ కుట్రను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. దీనిపై రాజ్యసభ చైర్మన్ గారికి వివరించడం జరిగింది. ప్రతి బిల్లుపై చర్చ జరిగేటప్పుడు మాకు కనీసం 20 నిమిషాలు సమయం ఇస్తారు. నిన్న నేను మా పార్టీ తరఫున 5 నిమిషాలు మాట్లాడిన తర్వాత వెంటనే మైక్ కట్ చేసి టైం అయిపోయిందని చెప్పడం జరిగింది. ఇది చాలా దుర్మార్గం. కొందరి ప్రోద్భలంతోనే కావాలని చేశారని మాకు అనుమానాలున్నాయి. ఈ విషయాన్ని రాజ్యసభ చైర్మన్ గారికి వివరించడం జరిగింది. మాకన్నా తక్కువ సభ్యులున్న బీఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కరికి 10 నిమిషాలు మాట్లాడే సమయం ఇచ్చారు. అదే విధంగా రాజ్యసభలో ఇద్దరే సభ్యులున్న తెలుగుదేశం పార్టీకి కూడా ఇద్దరూ 10 నిమిషాలు చొప్పున మాట్లాడే అవకాశం ఇచ్చారు. ప్రజల దృష్టిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అమరావతికి వ్యతిరేకమని చిత్రీకరించే కుట్రకు రాజ్యసభను వాడుకున్నారని అర్థమవుతోంది.

ఈ నేపథ్యంలో నేను మాట్లాడాల్సిన బ్యాలెన్స్ స్పీచ్ కూడా రికార్డుల్లోకి ఎక్కే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ స్పీచ్ కాపీని ఆయనకు అందజేయడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి అంతా టేబుల్ పై రికార్డు చేయించి అది రికార్డ్ అయ్యేటట్టుగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**- వైయస్ఆర్‌సీపీ ఎందుకు వ్యతిరేకం అంటే..**

రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన రైతులకు ఇంతవరకు న్యాయం జరగలేదు. ఏడేళ్లయినా డెవలప్ చేసిన ప్లాట్లు ఇవ్వలేదు. అరకొరగా ఇచ్చినా, అవి గుంతల్లో, శ్మశానాల్లో ఉంటున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా రైతులు రోజూ సీఆర్డీఏ ఆఫీసు చుట్టూ తిరిగినా వారికి న్యాయం జరగడం లేదు. ఇటీవల ఒకరైతు తన ఆవేదన చెప్పుకుంటూ మంత్రి ముందే గుండెపోటుకి గురై చనిపోయాడు. అమరావతికి భూములిచ్చిన రైతులకు రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఈ బిల్లులో పెట్టలేదు. దాని గురించి కొట్లాడుతున్నాం. అదేవిధంగా అమరావతి రాజధానికి ముంపు భయం ఉంది. చిన్నపాటి వర్షాలకే ఆ ప్రాంతం మునిగిపోతోంది. దానికి ఏ విధంగా పరిష్కారం చూపుతారో స్పష్టత ఇవ్వడం లేదు. దాన్ని కూడా బిల్లులో పొందు పరచాలని డిమాండ్ చేస్తున్నాం. దీంతోపాటు అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో భారీ ఎత్తున అవినీతి జరుగుతోంది. గత రెండేళ్లలో రూ. 47 వేల కోట్ల టెండర్లు ఫైనలైజ్ చేశారు. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో చదరపు అడుగు నిర్మాణం రూ. 4వేల నుంచి రూ.5 వేలకు పూర్తవుతుంటే, ఇక్కడ మాత్రం ఒక చదరపు అడుగు నిర్మాణానికి రూ. 12 వేల నుంచి రూ.14 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతుందో తేలాలి. టెండర్లు పారదర్శకంగా జరగడం లేదు. ఈ అంశాలను కూడా బిల్లులో పొందుపరచాలని వైయస్ఆర్‌సీపీ డిమాండ్ చేస్తోంది. ఎంత ఏరియాలో రాజధాని నిర్మాణం చేయాలన్నది మరో ప్రధాన అంశం. భారతదేశంలో పెద్ద నగరం కలకత్తా 50 వేల ఎకరాల్లో ఉంది. దానికి సుమారు 200 సంవత్సరాలు పట్టింది. ఢిల్లీ - ఎన్సీఆర్ మొత్తం కలుపుకొంటే కూడా సుమారు 10 వేల ఎకరాల్లో ఉంది. అలాంటిది అమరావతిని లక్ష ఎకరాల్లో నిర్మించాలంటే ఆచరణ సాధ్యమేనా అని ఈ ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదు? మొదటి విడతలో భూములిచ్చిన రైతులకే ఇంతవరకు న్యాయం జరగలేదు. ఇప్పుడు మళ్లీ రెండో విడత భూసమీకరణ అంటున్నారు. ఇటువంటి అంశాలపై చర్చ జరగాలి. కళ్లబొల్లి మాటలతో ప్రజలను మాయ చేసే కుట్ర జరుగుతోంది. ప్రజలకు వాస్తవాలు తెలియాలి అన్నదే వైయస్ఆర్‌సీపీఉద్దేశం. లోక్ సభలో ఏ విధంగా మా పార్టీ గొంతు వినిపించామో అదేవిధంగా రాజ్యసభలో ఇంకా కూలంకషంగా చెప్పాలనుకుంటే మా గొంతు నొక్కే కార్యక్రమం చేశారు. ఈ అంశాలన్నీ కూడా రాజ్యసభ చైర్మన్ గారికి చెప్పడం జరిగింది.

**- గ్యాలరీని టెలికాస్ట్ చేయొచ్చా?**

గ్యాలరీలో కూర్చున్న సభ్యుల ఫోటోలు టెలికాస్ట్ చేసే పద్ధతి ఇది వరకు ఎక్కడా లేదు. గ్యాలరీలో ఉన్న ఎవరినీ సభ జరుగుతుండగా చూపించరు. కానీ గ్యాలరీలో కూర్చున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, మంత్రులు, ఎంపీలను చూపించారు. ఒక తెలుగు పేపర్ లో వారంతా కూర్చున్న ఫోటో బ్యానర్ ఐటమ్ గా పబ్లిష్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఈ కార్యక్రమంపై కూడా విచారణ చేయాలని, అలా టెలికాస్ట్ చేయడానికి నిబంధనలుంటే తెలియజేయాలని కోరడం జరిగింది.

**- అమరావతి వల్ల ఓడిపోయామనడం కరెక్టు కాదు**

అధికారంలో ఉన్న ఏడేళ్లలో చంద్రబాబు రాజధానిని సరిగ్గా మొదలు పెట్టనే లేదు. లక్ష ఎకరాల డెవలప్‌మెంట్‌కే రూ. 2 లక్షల కోట్లు కావాలంటున్నారు. అన్ని నిధులు వెచ్చించే స్థోమత రాష్ట్రానికి ఉందా అని ఎందుకు ఆలోచించడం లేదు? విశాఖ రాజధానికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా లేదు కాబట్టి మరో ప్రత్యామ్నాయం సూచించాం. లక్షల కోట్లు వెచ్చించే కన్నా మావిగన్ ప్రపోజల్‌ను పరిశీలించాలని వైయస్ జగన్ గారు ప్రభుత్వానికి సూచించారు. కేవలం రూ. 5 వేల నుంచి రూ.10 వేల కోట్లతోనే సత్వర అభివృద్ధి చేయొచ్చని చెప్పారు. మావిగన్ రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ అవుతుందని చెబుతుంటే పరిశీలించకుండా ఆచరణ సాధ్యం కాని కార్యక్రమాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా చేస్తున్నారు. అమరావతి రాజధాని కారణంగానే వైయస్ఆర్‌సీపీ గత ఎన్నికల్లో ఓడిపోయిందనే ప్రచారం సిగ్గుచేటు. ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును రాజధానికి ముడిపెట్టడం సమంజసం కాదు. 2019 ఎన్నికల్లో అమరావతి నినాదంతో ఎన్నికలకు వెళ్లిన లోకేష్ ఓడిపోలేదా.

**ఉన్నట్టుండి చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?**

**- గొల్ల బాబూరావు, రాజ్యసభ ఎంపీ**

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకి ఇచ్చిన అఫిడవిట్‌లో రాజధాని అనేది రాష్ట్ర పరిధిలోని అంశమని స్పష్టంగా చెప్పిన తర్వాత కూడా ఉన్నట్టుండి చట్టం చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? అమరావతి రాజధాని పేరుతో జరుగుతున్న విచ్చలవిడి దోపిడీ గురించి ప్రజల్లో అనుమానాలున్నాయి. భూములిచ్చిన రైతులకు ఒక్కరికీ కూడా అభివృద్ధి చేసిన ప్లాట్లు పంపిణీ చేయలేదు. వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే చట్టబద్ధత అంశాన్ని తెరపైకి తెచ్చారు. కానీ ఇందులో ప్రత్యేక హోదా అంశం ఎందుకు చేర్చలేదో సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి. అసెంబ్లీ తీర్మాణం పేరిట వైయస్ జగన్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. కానీ మండలిలో వైయస్ఆర్‌సీపీ సభ్యులున్నారన్న భయంతో చర్చకు ముందుకు రాలేదు. విజనరీనని చెప్పుకునే చంద్రబాబు అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి గురించి ఆలోచించకుండా అమరావతి కోసం మిగతా ప్రాంతాలపై వివక్ష చూపుతున్నారు.

# మావిగన్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మంత్రం

**తాడేపల్లి: లక్ష్యం న్యూస్:-** అంతులేని కథలా సాగుతున్న అమరావతిని పూర్తి చేయలేనని చంద్రబాబే ఇవాళ ప్రెస్ మీట్ లో అంగీకరించారని, ప్రత్యామ్నాయంగా జగన్మోహన్ రెడ్డి చెప్పిన మావిగన్ ఆలోచనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మంత్రం అవుతుందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. అమరావతి కోసం రాష్ట్రాన్ని దివాళా తీయించడం మానుకోవాలని చంద్రబాబుకు ఆయన హితవు పలికారు. అమరావతికి 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా పూర్తి కాదని, దానికి బదులు కేవలం 20 వేల కోట్లతో పూర్తయ్యే మావిగన్ ఆలోచనే సరైనదని అంబటి రాంబాబు తెలిపారు. దీనిపై ప్రజలు కూడా ఆమోదించే పరిస్థితికి వస్తున్నారని అన్నారు. ఇది తట్టుకోలేకే ఎల్లో మీడియా, పసుపు పార్టీలు ట్రోలింగ్స్ నడుపుతున్నాయని, త్వరలోనే అవన్నీ పటాపంచలు అవుతాయన్నారు.ప్రెస్ మీట్లో అంబటి రాంబాబు ఇంకేమన్నారంటే...జగన్ చెప్పిన మావిగన్ పై రాష్ట్రంలో చర్చరెండు, మూడు రోజుల నుంచీ రాష్ట్రవ్యాప్తంగా మావిగన్ అనే పదం మీద చర్చ జరుగుతోంది. తెలుగు ప్రజలు ఉన్న ప్రతీ చోటా ఈ చర్చ జరుగుతోంది. అద్భుతమైన చర్చకు ప్రజలు ముందుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటి అని ఆలోచిస్తున్నారు. చంద్రబాబుకు డిక్షనరీలో ఈ పదం కనిపించడం లేదంట. ఉడా, తుడా, గుడా అంటే మాత్రం కనిపిస్తున్నాయా ?, మావిగన్ అనే ఓ కొత్త ఆలోచనను మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు తెరపైకి తెచ్చారు. ఏ విధంగా ఆయన దీన్ని తెచ్చారో అంతా చూశారు. చంద్రబాబు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నాడు. అది తెలియక చేస్తున్నాడో, మితిమీరిన తెలివితేటల వల్ల చేస్తున్నాడో అర్దం కాదు. ఓ సాధ్యం కాని ప్రతిపాదన పెట్టి అంతులేని కథలా లాగుతున్నాడు. ఇదే విషయం జగన్మోహన్ రెడ్డి కూడా చెప్పారు. చంద్రబాబు మభ్యపెట్టే కార్యక్రమం చేస్తున్నాడు. ముందు 50 వేల ఎకరాలు అన్నాడు, ఇప్పుడు లక్ష ఎకరాలు అంటున్నాడు. తన బంధుమిత్రులకు అమరావతిని దోచిపెట్టే కార్యక్రమం తప్ప రాజధానిని అభివృద్ధి చేసి గ్రోత్ ఇంజన్ గా తయారు చేయాలనే ఆలోచన చంద్రబాబుకు లేదు. ఇవాళ చంద్రబాబు ప్రెస్ మీట్ చూస్తే ఆ విషయం ఇట్టే అర్దమవుతోంది. 2029కి అమరావతి పూర్తి కాదని చంద్రబాబే ఒప్పుకున్నారు2028-29కి రాజధాని అమరావతి పూర్తి కాదనే విషయాన్ని చంద్రబాబు ఇవాళ ఒప్పుకున్నారు. గతంలోనూ ఇలాగే పూర్తి చేయకుండా అన్నీ తాత్కాలికం చేశారు. ఈ 2028-29కి కూడా ఆ ఏడు భవనాలు పూర్తి చేస్తే చేస్తాడు, లేకపోతే అవీ చేయడు. టీడీపీ వాళ్లు కూడా చంద్రబాబు ప్రెస్ మీట్ ను ఓసారి పరిశీలిస్తే ఇదే అర్థమవుతుంది. 2028-29కి ఈ ఏడు బిల్డింగ్ కు పూర్తి చేస్తామన్నారు. నవనగరాలు మాత్రం గాలికి పోయాయి. ఈ ఏడు బిల్డింగ్ లు పూర్తి చేస్తే చాలన్న ప్రయత్నం చంద్రబాబు చేస్తున్న నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి గారు మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు కలిపి మావిగన్ గా తయారవుతుందని చెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు కూడా దాన్ని ఆమోదించే దశకు వస్తున్నారు. ఎందుకంటే చంద్రబాబు అమరావతిని పూర్తి చేయలేడన్న విషయం అందరికీ అర్థమైంది. ఆయన చెప్పిన తరహాలో చేయాలంటే 2 లక్షల కోట్లు కావాలి. ఈ డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి? రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది ? ప్రభుత్వం చేయాల్సిన పనులకే డబ్బులు లేవు, ఇక రాజధాని ఎలా పూర్తవుతుంది ? కాబట్టి 2 లక్షల కోట్లు పెట్టి అమరావతి పూర్తి చేస్తానన్న మాట బూటకంలా ఉంది తప్ప వాస్తవంగా పూర్తి చేసే పరిస్థితి లేదన్నది అర్థమవుతోంది. చంద్రబాబు ఏడు బిల్డింగ్ లు పూర్తి చేస్తాను అన్నాడు తప్ప మొత్తం రాజధాని పూర్తి చేస్తానన్న ధైర్యం చేయలేకపోతున్నాడు. అంటే అప్పులు తెస్తారు, కాంట్రాక్టులు ఇస్తాడు, కమిషన్లు తీసుకుంటాడు, కోట్లు కోట్లు తీసుకుంటాడు తప్ప రాజధాని మాత్రం పూర్తి చేయడు. ఇప్పటికీ ఏడు బిల్డింగ్ లు పూర్తి చేసి చేతులు దులుపుకునే పరిస్థితుల్లో ఉన్నాడు. ఎందుకంటే భగవంతుడు దిగివచ్చినా దాన్ని పూర్తి చేయలేడు, చంద్రబాబు అంత పెద్ద ప్లాన్ వేశాడు మరి. 2 లక్షల కోట్లు ఖర్చుపెడితే నీళ్లు, కరెంటు, డ్రైనేజీ, రోడ్లు వస్తాయి తప్ప నగరం ఏర్పడదు. నగరం నిదానంగా ఏర్పడితే అప్పటికి చంద్రబాబూ ఉండదు, ఎవరూ ఉండరు. మావిగన్ పై ట్రోలింగ్స్ కు వైయస్ఆర్‌సీపీ భయపడదు

అమరావతి తీర్మానం అసెంబ్లీలో తప్ప మండలిలో పెట్టలేదు. లోక్ సభ, రాజ్యసభలో బిల్లు తెచ్చారు. అమరావతి రాజధానిని మార్చే అవకాశమే లేదంటున్నారు. ఎందుకు లేదు ?, రాజ్యాంగాన్నే సవరిస్తుంటే, అసెంబ్లీలో ఒక చట్టం చేస్తే సవరించలేరా ?, ఇది కూడా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే. ఆ క్రమంలోనే జగన్మోహన్ రెడ్డి మావిగన్ ఆలోచనను తెరపైకి తెచ్చారు. దీంతో తండ్రీ కొడుకులకు భయం పట్టుకుంది. ఈ చర్చలోకి జనం వస్తున్నారు కాబట్టి ఏదో విధంగా గందరగోళం చేద్దామని వెయ్యి, రెండు వేల సోషల్ మీడియా పేజీల్ని, యూట్యూబ్ ఛానల్స్ కొనేసి ట్రోల్ చేస్తున్నారు. ఈ ట్రోలింగ్స్ కు మేం భయపడతామా ?, అందులో వాస్తవం ఉంటే ఈ ట్రోలింగ్స్ అన్నీ పటాపంచలైపోతాయి. మావిగన్ ఆలోచన తెచ్చాక ఆంధ్ర రాష్ట్రంలో బృహత్తర చర్చ జరుగుతోంది. అమరావతి ఎలాగో పూర్తి కాదు, అందులో పెట్టుబడులు పెట్టినా వృథా అనే నిర్ణయానికి చాలా మంది వచ్చేశారు. అందుకే ఏంటీ మావిగన్, అమరావతి ఏంటనే చర్చ జరుగుతోంది.

# దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

(మొదటిపేజీ తరువాయి )

నార్మన్ ఫోస్టర్స్ ద్వారా బ్లూ గ్రీన్ సిటీగా అమరావతిని అధునాతన నగరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశాం. స్టాక్ ఎక్స్చేంజిలో అమరావతి బాండ్స్ విడుదల చేస్తే గంటలో రూ. 2 వేల కోట్లు వచ్చాయి. అంతటి క్రెడిబులిటిని అమరావతి నగరం సొంతం చేసుకుంది."అని సీఎం చంద్రబాబు వివరించారు.

**వైసీపీవి కుళ్లు...కుట్రలు..కుతంత్రాలు**

"రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడింది. అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారు. వాళ్లు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారు. అమరావతికి అనుకూలంగా అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాశారు. అరాచకం సృష్టించే ప్రయత్నించారు. అరటి తోటలు తగుల బెట్టారు. తప్పుడు రిపోర్టులు తెప్పించారు. ఎడారి, శ్మశానం అన్నారు. భూకంపాలు వస్తాయన్నారు. ఎన్ని విధాల రాజధానిని నష్టపరచాలో అంతా చేశారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. సింగపూర్ దేశం పైనా అభాండాలు వేసి ఒప్పందాలు రద్దు చేశారు. అమరావతి బ్రాండ్ దెబ్బతీశారు. విట్,ఎస్ఆర్ఎం లాంటి ప్రతిష్టాత్మక వాటి పేర్ల చివరిలో అమరావతి క్యాంపస్ అని పెడితే దానిని తీసేయమని వారిపై ఒత్తిడి తెచ్చారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించాం. వేల మంది కార్మికులతో ముమ్మరంగా పనులు జరిగే సమయంలో వాటిని ఆపేశారు. మూడు రాజధానుల ప్రకటన చేసి.. మూడు ప్రాంతాల్లో వివాదం సృష్టించేలా ప్రయత్నించారు. హైకోర్టు కూడా దీనిపై వారికి మొట్టి కాయలు వేసింది. అమరావతి రైతుల ఉద్యమానికి కౌంటర్ గా పెయిడ్ ఆర్టిస్టులతో క్యాంపులు పెట్టించారు. ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు కేసులు పెట్టించారు. నాపై రాళ్లు వేయించారు. అదేమంటే భావప్రకటన స్వేచ్ఛ అని డీజీపీతో మాట్లాడించారు. పవన్ కల్యాణ్ వస్తే ముళ్లకంచెలు అడ్డం పెట్టారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలీటం లేదు. ఈ కుట్రలను కుతంత్రాలను ప్రజలు విశ్వసించలేదు. మాకు మళ్లీ ప్రజలు పట్టం కట్టారు."అని సీఎం చెప్పారు.

**అమరావతి భవిష్యత్ నగరం**

"భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొట్టతొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. అందుకే ఈ తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే.. దానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్ గా అమరావతి మారుతుంది. దేశానికి ఒక ఫ్యూచర్ సిటీ కూడా అవసరం.. అదే అమరావతి. అమరావతి అభివృద్ధితో పాటు విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నాం. రీజియన్లుగా ఆయా ప్రాంతాల్లో వేర్వేరు పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలు వస్తున్నాయి. సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి నీటి భద్రత తీసుకువస్తాం. ఒంటిమిట్టలో శ్రీరామ కల్యాణంలో పాల్గొన్న వేళ లోక్ సభలో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందింది. నిన్న రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యింది. శుభపరిణామాలు వరుసగా జరుగుతున్నాయి.



గత పాలకులు నిలిపిన అమరావతి నిర్మాణాల్ని మళ్లీ మేం అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ చేతుల మీదుగా పునర్నిర్మాణం మొదలు పెట్టాం. స్వాతంత్ర్య భారత దేశంలో మూడు రాజధానుల డ్రామా ఆడిన వ్యక్తులు ఎవరూ లేరు. అమరావతి దేశానికి ప్రైడ్ గా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ కు గుండె, ఆత్మ ఇది. ఎవరు ఏమి చేసినా అమరావతి సంకల్పం ఆగదు, ప్రపంచ బ్యాంకు, హడ్కో, ఏడీబీ నుంచి ఫైనాన్షియల్ టై అప్ ఉంది. ప్రస్తుతం రూ.56 వేల కోట్ల విలువైన పనులు రాజధానిలో జరుగుతున్నాయి. 2028 నాటికి రాజధానిలో ప్రధాన మైన పనులన్నీ ఓ కొలిక్కి వస్తాయి. రాజధానికి లక్షల కోట్లు కావాలని కొందరు మాట్లాడుతున్నారు. కానీ నిర్మాణం ఒక్క రోజులో పూర్తి అయ్యేది కాదు. ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ ఇలాంటి వేర్వేరు ప్రాజెక్టులు నిర్మితం అవుతూనే ఉంటాయి. క్రమానుగుణంగా రాజధాని నిర్మాణం, అభివృద్ధి జరుగుతుంది. కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. హైదరాబాద్ ఒక్కటే తెలంగాణాలో గరిష్ట ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తి అయితే అభివృద్ధి ఆటో పైలట్ గా జరిగిపోతుంది. ప్రపంచంలోని వేర్వేరు ప్రాజెక్టులు ఈ మోడల్ లోనే అభివృద్ధి అయ్యాయి. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. దానికి చోదకశక్తిగా అమరావతి నిలుస్తుంది. 2029లో ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభింపచేస్తాం. అమరావతి అజేయం, శాశ్వతం, అన్ స్టాపబుల్. దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయి. అమరావతి ప్రజా రాజధాని. రాష్ట్రంలోనూ, రాజధానిలోను ప్రజలు నిత్యం ఆనందంగా ఉండేలా చూడాలని నేను నిత్యం భగవంతుడిని వేడుకుంటూనే ఉంటాను."అని ముఖ్యమంత్రి తెలిపారు.

**బుద్ధి మార్చుకోని వైసీపీ**

"ప్రజలు, దేశం యావత్తూ అమరావతి వైపు ఉంటే... వైసీపీ నేతలు ఇంకా అహంకారం ప్రదర్శిస్తున్నారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారు. ఎక్కడ కూర్చొంటే అక్కడే రాజధాని ఏమిటి...? పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తా మంటే ఎలా...? ప్లాన్ ఏ, ప్లాన్ బీ అంటూ మాట్లాడటం ఏమిటి..? ప్లాన్ ఏలో మూడు ముక్కలాటలు, ప్లాన్ బీలో మావిగన్. ఇలాంటి విపరీత మనస్తత్వం ఏమిటి..? దేశమంతా ఆంధ్రప్రదేశ్ కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారు. వారందరినీ తప్పుపట్టేలా వైసీపీ వింత ప్రవర్తన ఉంది. ఇంత కుట్ర, విధ్వంసం చేసి మళ్లీ ఎదురు దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలుగు జాతి చాలా సమస్యల్ని ఎదుర్కొంటూనే ఉంది. మొన్నటి వరకూ మనకు ఉనికి లేని పరిస్థితి. ఇప్పుడు మన వాళ్లే ఏపీకి ఉనికి లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. బెదిరింపులతో పెట్టుబడిదారులను తరిమి వేయటం నీచాతి నీచం. అప్రజాస్వామికంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠినంగా ముందుకు వెళ్తాం. చరిత్ర ఎప్పుడూ సానుకూల, వ్యతిరేక అంశాలను గుర్తుంచుకుంటూనే ఉంటుంది. అలాంటి వారిని చరిత్ర క్షమించదు. ఇలాంటి వ్యక్తుల విధానాల వల్ల ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది. దక్షిణాదిలోనే తలసరి ఆదాయంలో అతితక్కువ స్థాయిలో ఉంది. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీ సారీ మారుస్తా మంటే ఎలా...? దీనికి అర్థం ఉంటుందా...? శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా...? ఇదేం రాజకీయం...? ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా...? ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా...? ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి. కానీ ఇలాంటి వారిపట్ల మాట్లాడటం కూడా అనవసరం."అని సీఎం అభిప్రాయపడ్డారు.

**కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది.**

"ప్రపంచం అంతా ఒకవైపు మాట్లాడితే... ఒక పార్టీ, వ్యక్తి మాత్రం వేరే విధంగా మాట్లాడుతున్నారు. అమరావతి అని పలకటం కూడా వారికి ఇష్టం లేదు. అందుకే ఈ తరహాగా వ్యవహరిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామికి ఘోర అపచారం చేసి సమర్ధించుకున్న వాళ్ల ప్రవర్తనను ఇంకేం ఊహిస్తాం. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని అంతా కలిసి నిర్ణయిస్తే.. మళ్లీ ఆ చట్టాన్ని మార్చే ప్రయత్నం చేస్తారాడ? అలాంటి అవకాశమే లేదు. గత పాలకులు 5 ఏళ్ల కాలంలో విభజన హామీల్లో ఒక్కటీ సాధించ లేకపోయారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరానికి, అమరావతికి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు, రైల్వే జోన్ కు, రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ కు నిధులు సాధించగలిగాం. డబుల్ ఇంజన్ సర్కారుగా కేంద్రం, రాష్ట్రం కలసి పనిచేస్తున్నాం. ఏపీకి రావాల్సిన నిధులన్నీ వస్తూనే ఉన్నాయి. విభజన కంటే ఏపీకి జరిగిన నష్టం వైసీపీ హయాంలోనే ఎక్కువ జరిగింది. 30 ఏళ్లు వెనక్కు వెళ్లాం. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిమరీ అప్పులు తెచ్చారు. మేం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు వేసుకుని పాలన సాగిస్తున్నాం. ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను రీ షెడ్యూలు చేసుకుని భారం తగ్గించుకుంటున్నాం. ఒక వ్యక్తి వచ్చి పిచ్చి చేష్టలు చేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు."అని ముఖ్యమంత్రి అన్నారు. అంతకు ముందు పార్లమెంటు ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందటంపై ముఖ్యమంత్రికి మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారికి మిఠాయిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పేద, మధ్యతరగతి ప్రజల సుఖవంతమైన,మెరుగైన ప్రయాణమే లక్ష్యం: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

(మొదటిపేజీ తరువాయి )

. సమావేశంలో జరిగిన చర్చ సందర్భంగా , రైల్వే ఫుట్ ఓవర్‌బ్రిడ్జల సంఖ్యను క్రమంగా తగ్గించాలని అభిప్రాయపడ్డారు . అది రైల్వే స్టేషన్ అయినా లేదా స్టేషన్ ప్రాంగణం వెలుపల ఉన్న ట్రాక్‌లు అయినా , సౌకర్యవంతమైన భూగర్భ వంతెనలను నిర్మించడమే మొదటి ప్రయత్నంగా ఉండాలని రైల్వే మంత్రి పేర్కొన్నారు ప్రజలు వంతెనలు ఎక్కడం కంటే కల్వర్టులను ఎక్కువగా ఉపయోగించడం సహజం . చర్చల సందర్భంగా , ఒక పైలట్ ప్రాజెక్ట్ కింద , దేశంలోని అనేక ప్రాంతాలలో సౌకర్యవంతంగా ఉండే అటువంటి కల్వర్టులను నిర్మించాలని నిర్ణయించారు . ఈ కల్వర్టులు పాదచారులకే కాకుండా , సైకిళ్లు , స్కూటర్లు మరియు మోటార్ సైకిళ్లను తీసుకువెళ్లే వారికి కూడా సహాయకరంగా ఉండాలి . ట్రాక్టర్లతో సహా ఇతర వాహనాలు కూడా ప్రయాణించగలిగేలా వెడల్పైన రైల్వే కల్వర్టులను నిర్మించాలని కూడా నిర్ణయించారు . పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల విభిన్న అవసరాలకు అనుగుణంగా సౌకర్యవంతమైన రైల్వే కల్వర్టులను నిర్మించాలి . ఈ దిశగా అధికారులందరూ కృషి చేస్తారు తమ రైళ్లను సకాలంలో నడిపిన జోన్‌ల అద్భుతమైన పనితీరును రైల్వే మంత్రి అభినందించారు . క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ , తమ రైళ్లలో 85 శాతానికి పైగా సకాలంలో నడిపి , తమ పనితీరును మెరుగుపరుచుకున్న దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జోన్‌లను ఆయన ప్రశంసించారు .

# విశాఖ తీరాన నౌకాదళంలోకి ఐఎన్ఎస్ తారాగిరి : భారత్ సముద్ర శక్తికి సరికొత్త బలం




(మొదటిపేజీ తరువాయి )

శత్రు కార్యకలాపాలను పర్యవేక్షించడానికి , తన భద్రతను నిర్ధారించుకోవడానికి , మరియు అవసరమైతే తక్షణమే స్పందించడానికి రూపొందించిన వ్యవస్థలతో ఇది సన్నద్ధమై ఉంది . ఇది ఆధునిక రాడార్ , సోనార్ , మరియు బ్రహ్మోస్ , ఉపరితలం నుండి గగనతలానికి ప్రయోగించే క్షిపణుల వంటి క్షిపణి వ్యవస్థలతో సన్నద్ధమై ఉంది , ఇవి దాని కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి . తీవ్రమైన యుద్ధం నుండి సముద్ర భద్రత , సముద్రపు దొంగల నిరోధక కార్యకలాపాలు , తీరప్రాంత నిఘా , మరియు మానవతా మిషన్ల వరకు , ఇది ప్రతి పాత్రలోనూ సంపూర్ణంగా ఇమిడిపోతుంది , తద్వారా ఇది ఒక విశిష్టమైన నావికా వేదికగా నిలుస్తుంది . " 11,000 కిలోమీటర్లకు పైగా తీరరేఖ కలిగిన భారతదేశం మూడు వైపులా సముద్రంతో చుట్టుముట్టబడి ఉందని , సముద్రం లేకుండా తన అభివృద్ధిని ఊహించుకోలేమని రక్షణ మంత్రి నొక్కి చెప్పారు . దేశ వాణిజ్యంలో దాదాపు 95 శాతం సముద్ర మార్గాల ద్వారానే జరుగుతుందని , ఇంధన భద్రత కూడా సముద్రంపైనే ఆధారపడి ఉందని , అందువల్ల బలమైన , సమర్థవంతమైన నౌకాదళాన్ని నిర్మించడం కేవలం ఒక ఐచ్ఛికం కాదని , అది అత్యంత అవసరమని ఆయన అన్నారు

# గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకుందాం -మాజీ ఎమ్మెల్యే సింహాద్రి...

**అవనిగడ్డలో గుడ్ ఫ్రైడే సందర్భంగా సిలువ మోసిన మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు...**



**అవనిగడ్డ ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని కోటగిరిలంక RCM చర్చ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారు, గుడ్ ఫ్రైడే సందర్భంగా RCM చర్చ్ సంఘస్థులతో కలసి సిలువ మొస్తూ క్రీస్తుయేసు చూపించిన ప్రేమ, శాంతి, క్షమా గుణాలను మన జీవితాల్లో ఆచరిస్తూ, సమాజంలో మంచి విలువలను వ్యాప్తి చేయాలని ఈ పవిత్ర దినాన క్రీస్తు మార్గంలో నడుస్తూ, ధర్మం మరియు మానవత్వాన్ని కాపాడుదాం అని అన్నారు...

ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ హోదాలలోని పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు, RCM చర్చ్ సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురు నిలయం నిర్మాణానికి భూమిపూజ



**తెనాలి ఏప్రియల్ 03 (లక్ష్యం న్యూస్)**

శ్రీసాలిగ్రామ మఠం, శ్రీ విద్యాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని సరస్వతిదేవి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో నూతనముగా నిర్మించనున్న గురు నిలయ భవనానికి పెనుగొండ క్షేత్రం పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామి)పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ హల్దీపురా వారణాసి మఠాధిపతి, చరణాగతి గోష్టి నరేంద్ర రామానుజ దాస స్వామి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సరస్వతీ దేవి అమ్మవారి విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నంబూరు వెంకట కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ ముద్దాభక్తుని రమణయ్య, మానేపల్లి శివ,రావూరి సుబ్బారావు, గోపు రామకృష్ణ, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, శ్రీనివాస



బాబు,రాజేశ్వరరావు, లోకనాథం, శ్రీశైల క్షేత్రం ఆర్యవైశ్య కమిటీ ట్రస్ట్ చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, శ్రీసాలిగ్రామ మఠం, శ్రీ విద్యాపీఠం, జయలక్ష్మి మిత్రమండలి కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రుల య్యారు.

# ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఫలితాలు విద్యార్థుల హర్షం

**జి కొండూరు లక్ష్యం న్యూస్**

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం:పదవ తరగతి పరీక్షలు ముగిసిన సందర్భంగా మండలంలోని విద్యార్థిని, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఒక ముఖ్యమైన విషయాన్ని వెల్లడించారు. 2025 డిసెంబర్ నెలలో ఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్ మరియు ఐక్య ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా పంపిణీ చేసిన 10 వ తరగతి స్టడీ మెటీరియల్ ఈసారి పరీక్షల్లో ఎంతో ఉపయోగపడిందని వారు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల మాటల్లో, ఈసారి నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో వచ్చిన ప్రశ్నాపత్రాలలో సుమారు ఎనభై శాతం ప్రశ్నలు స్టడీ మెటీరియల్‌లో నుంచే రావడం తమకు ఆశ్చర్యంతో పాటు విశ్వాసాన్ని కలిగించిందని తెలిపారు. "మేము ముందుగా చదివిన అంశాలే పరీక్షల్లో రావడంతో ప్రశ్నలకు ధైర్యంగా సమాధానాలు రాయగలిగాం. దీనివల్ల పరీక్షలు సులభంగా పూర్తిచేయగలిగాం" అని వారు పేర్కొన్నారు.ఇంకా, ఈ స్టడీ మెటీరియల్ ద్వారా పాఠ్యాంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిందని, ముఖ్యమైన ప్రశ్నలపై దృష్టి పెట్టేలా మార్గనిర్దేశం చేయడంతో మంచి మార్కులు సాధించే అవకాశం ఉందని విద్యార్థులు తెలిపారు. ఈ పరిణామం వల్ల ఈ ఏడాది పదవ తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరుగుతుందని వారు నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, "ఈ సంవత్సరం మండలంలో సుమారు 1000 మందికి పదవ తరగతి విద్యార్థులకు ఐక్య ఉపాధ్యాయ సంఘం సహకారంతో స్టడీ మెటీరియల్ అందించాం. విద్యార్థులు దానిని సమర్థవంతంగా వినియోగించుకోవడం మాకు ఆనందాన్ని ఇస్తోంది. పరీక్షల్లో సుమారు ఎనభై శాతం ప్రశ్నలు ఈ స్టడీ



మెటీరియల్‌లో నుంచే రావడం గమనార్హం" అని తెలిపారు.అదేవిధంగా విద్యార్థుల మార్కులు పెరగడంలోనే కాకుండా మొత్తం ఉత్తీర్ణత శాతం కూడా పెరగడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.మండలంలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు ఇది ఒక మంచి సంకేతమని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల విజయానికి మార్గదర్శకంగా నిలిచి, గ్రామీణ విద్యా అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

# ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజల కలల రాజధాని అమరావతి

- -రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోడీ కు ధన్యవాదాలు
- -డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి రాష్ట్రం
- -మావిగన్ అంటూ జగన్ నీచ రాజకీయాలు
- -మైలవరం నియోజకవర్గ బిజెపి నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల)




**జి కొండూరు లక్ష్యంన్యూస్;**

ఇబ్రహీంపట్నం, ప్రపంచవ్యాప్తంగాఉన్న తెలుగు ప్రజలు సగౌరవంగా చెప్పుకునేలా అమరావతి రాజధాని రూపుదిద్దుకుంటుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతికి చట్టబద్ధ కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు ధన్యవాదాలు తెలిపారు మైలవరం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరావు (బాల). కొండపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానికి చట్టబద్ధ కల్పించి రాష్ట్రానికి శాశ్వత రాజధాని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు ధన్యవాదాలు తెలిపారు. నాడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అమరావతి రాజధానికి ప్రధానమంత్రి చట్టబద్ధ కల్పించారని, డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించారని అన్నారు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని భ్రష్టు పట్టించి, ప్రజలకు కనీస అభివృద్ధి అందించలేదని విమర్శించారు. నేడు మావిగన్ పేరుతో నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే కొనసాగితే కనీసం పోటీ చేసే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అమరావతి కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరి కృషి నేడు ఫలించిందని... రాష్ట్రానికి అన్ని హంగులతో కూడిన శాశ్వత అమరావతి రాజధాని గా రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి కొండపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుధీష్ణ,బిజెపి ప్రధాన కార్యదర్శి దాము భవాని, జి కొండూరు మండల అధ్యక్షులు చల్లా మల్లేశ్వర రావు, గొల్లపూడి నాయకుడు దుద్దుకూరి తిరుపతి నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కూనల యుగంధర్ పాల్గొన్నారు.

# రేషన్ మాఫియాపై ఎస్ఐ సత్యవతి 'ఉక్కుపాదం'.. 1.75 టన్నుల బియ్యం సీజ

**జి కొండూరు లక్ష్యం న్యూస్;**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఇబ్రహీంపట్నం:పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కుల గుండెల్లో ఇబ్రహీంపట్నం ఎస్ఐ సత్యవతి వణుకు పుట్టించారు. పక్కా సమాచారంతో గుంటుపల్లిలో మెరుపు దాడులు నిర్వహించి భారీ ఎత్తున రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలుగుంటుపల్లి వర్క్ షాప్ రోడ్డులో భారీగా రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారన్న నమ్మదగ్గ సమాచారం మేరకు ఎస్ఐ సత్యవతి తన బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రెండు వేర్వేరు ప్రాంతాల్లో దాచిన సుమారు 1.75 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించి వెంటనే సీజ్ చేశారు.నిందితుడు: ఈ బియ్యం గుంటుపల్లికి చెందిన పంది శేఖర్ అనే వ్యక్తివిగా ప్రాథమిక సమాచారం అందింది.తదుపరి చర్యలు: స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రెవెన్యూ సిబ్బంది సమక్షంలో స్థానిక రేషన్ డిపోకు తరలించారు.ప్రభుత్వం పేదల కోసం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు. రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటాం ఇబ్రహీంపట్నం ఎస్ఐ సత్యవతి.



# ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి రావెళ్ల ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్




**చల్లపల్లి ఏప్రిల్ 4 లక్ష్యం న్యూస్**

రావుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ శనివారం నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని రావెళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు ఆయన శుక్రవారం ఉదయం లక్ష్యం న్యూస్ తో మాట్లాడుతూ రావెళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు గుండె షుగరు ఎముకలు కంటి శ్వాస కు సంబంధించిన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ రేమాల అర్చన డాక్టర్ హరీష్ డాక్టర్ వంశవర్ధన్ డాక్టర్ ఇంద్ర మోహన్ డాక్టర్ సాయి కృష్ణ డాక్టర్ మనోజ్ కుమార్ డాక్టర్ పావని డాక్టర్ రావెళ్ల రాజ్ కుమార్ డాక్టర్ సందీప్ పాల్గొని వైద్య సేవ అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు ఈనెల 11వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి వైద్య శిబిరం ప్రారంభించడం జరుగుతుందని చల్లపల్లి మండలం నడకుదురు రోడ్డులోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు

# మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**మచిలీపట్నం ఏప్రిల్ 4 లక్ష్యం న్యూస్**

నిన్న మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేత ఘటన నేపద్యంలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని ఇనగుదురు సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేయడంతో పాటు, పోలీసులను బెదిరించిన పేర్ని నాని పేర్ని నాని వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణాజిల్లా పోలీస్ అధికారుల సంఘం పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్ లో దీఛీూ 196, 353(2), 351 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు

# మోపిదేవి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిక హరినాథ్




**మోపిదేవి ఏప్రిల్ 4 లక్ష్యం న్యూస్**

మోపిదేవి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా ముప్పిరిశెట్టి హరనాథ్ ( మోపిదేవి తహసీల్దార్ ) పదవీ బాధ్యతలు స్వీకరించారు. పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగి, కొత్త పాలక వర్గం వచ్చే వరకు తాను ఈ పదవిలో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, VRO లు పాల్గొన్నారు.



# పురిటి గడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో బాలాజీ



**చల్లపల్లి ఏప్రిల్ 4 లక్ష్యం న్యూస్**

పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ ప్రత్యేక అధికారులను నియమించారు చల్లపల్లి మండలం పురిటి గడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా మండల డిప్యూటీ ఎంపీడీవో బాలాజీని నియమించగా ఆయన శుక్రవారం ఉదయం బాధ్యతలను చేపట్టారు పురిటి గడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టిన బాలాజీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను చేపట్టడం జరిగిందని బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయడం జరుగుతుందన్నారు

# చల్లపల్లి పంచాయితీకి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన...

మచిలీపట్నం డిఎల్పివో ఎండీ రజాఉల్లా ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు ముమ్మనేని నాని, వేముల హరి కృష్ణ ఈ కార్యక్రంలో పంచాయితీ కార్యదర్శి మాధవేంద్రరావు ఉన్నారు.



ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 4-4-2026

## యార్లగడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా రామ్ కుమార్



**చల్లపల్లి ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

చల్లపల్లి మండలం యార్లగడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిక చల్లపల్లి మండల ఇరిగేషన్ ఏఈ రామ్ కుమార్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు ఆయన ఇరిగేషన్ ఏఈగ బాధ్యతలను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు అందరి అభిమానాలను పొందారు ఈ నేపథ్యంలో ఆయన పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారిక నియమితులై బాధితులను చేపట్టారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక అధికారిక బాధ్యతలను చేపట్టి పంచాయతీని అభివృద్ధి పథంలో నిలుపుతానని తెలిపారు తాను మరల పంచాయతీ సర్పంచులు వచ్చేంతవరకు కొనసాగడం జరుగుతుందన్నారు పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు పంచాయతీ ప్రజలు తనకు సహకారం అందించాలని అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## చల్లపల్లి మండలంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు వీరే...

**చల్లపల్లి ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో పంచాయతీ ప్రత్యేక అధికారులను నియమించారు వివిధ శాఖల అధికారులను పంచాయతీల ప్రత్యేక అధికారులుగా నియమించగా వారు శుక్రవారం బాధ్యతలను చేపట్టారు ప్రత్యేక అధికారులుగా నియమించబడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి చల్లపల్లి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిఎల్పిఓ లక్ష్మీపురం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా చల్లపల్లి ఎంపీడీవో ఆనంద కుమారి మాజేరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా పి ఆర్ ఏ ఈ బొప్పన శ్రీనివాసరావు మంగళాపురం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో వి పద్మావతి నడకుదురు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిక డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత పాగోలు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంఈఓ 1 సుజాత పురిటి గడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డిప్యూటీ ఎంపీడీవో మేకల బాలాజీ వక్కల గడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంఈఓ 1 కోటేశ్వరావు వెల్లివోలు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా డ్రైనేజీ శాఖ ఏఈ చిరంజీవి యార్లగడ్డ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఇరిగేషన్ ఏఈ రాంకుమార్ అ ము దార్ల లంక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా ఏవో మురళీకృష్ణ నియమితులయ్యారు

## చెన్ను గురుమూర్తి కుటుంబ సభ్యులకు విక్కుర్తి పరామర్శ.



చెన్ను గురుమూర్తి కుటుంబ సభ్యులను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు.చెన్ను గురుమూర్తి ఇటీవల ఆకస్మికంగా మరణించారు.దీంతో విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ అవనిగడ్డలోని గురుమూర్తి గృహంలో శుక్రవారం ఉదయం గురుమూర్తి సోదరుడు రామకృష్ణను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గురుమూర్తి చిత్రపటానికి విక్కుర్తి శ్రీనివాస్, విక్కుర్తి రాంబాబు లు పూలమాలలతో నివాళులు అర్పించారు.కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, మట్టా దయానంద్, పులిగడ్డ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో వైకాపా నాయకులతో కీలక సమావేశం

### - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట )ఏప్రిల్-03**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులతో సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య శుక్రవారం నాయుడుపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ తదుపరి కార్యక్రమాలు మరియు అధికార పార్టీ దౌర్జన్యాలపై నాయకులతో విస్తృతంగా కొద్దిసేపు పాటు చర్చించారు.ఈ సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి,సూళ్లూరుపేట మండల ఎంపీపీ అనిల్ రెడ్డి,జిల్లా సెక్రటరీ కామిరెడ్డి రాజా రెడ్డి,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి వేణు యాదవ్,నాయుడుపేట రూరల్ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, దొరవారి సత్రం మండల అధ్యక్షులు రాహుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా భవాని శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాలేటి నాగార్జున,షేక్ షబీర్ భాష,ముత్యాలు రెడ్డి,ఆరు మండలాల అనుబంధ విభాగాల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ. ప్రజల్లో భద్రత భావాన్ని పెంచడమే లక్ష్యం కడప పోలీసుల గస్తీ

కడపలక్ష్యం న్యూస్:-

నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారు వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక /అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు/గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తెల్లవారు జామున వెహికిల్ డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు

# అవినీతి పోలీసులను ప్రశ్నిస్తూనే ఉంటాం

- ప్రజల పక్షాన వైయస్సార్సీపీ పోరాటం ఆపేది లేదు
- పీక్కోండి అంటూ అనుచితంగా మాట్లాడిన సీఐను సస్పెండ్ చేయాలి
- వైయస్సార్సీపీ నాయకుల డిమాండ్
- కృష్ణాజిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, పెనమలూరు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వకర్తలు చక్రవర్తి, ఉప్పాల రమేష్ (రాము), పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).




**మచిలీపట్నం ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రజలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను నిలదీస్తూనే ఉంటామని, అక్రమ కేసులతో మా పోరాటాన్ని ఆపలేరని వైయస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు. మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పట్ల అనుచితంగా వ్యవహరించిన సీఐ తక్షణం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మచిలీపట్నంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, పెనమలూరు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వకర్తలు చక్రవర్తి, ఉప్పాల రమేష్ (రాము), పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. పోలీసు హక్కుల సంఘం నాయకుడిగా జైపాల్ మాకు నీతులు చెప్పి, ఆయన నీతి తప్పితే ఎలా పేర్ని నాని ప్రశ్నించారు. రెచ్చగొట్టేలా అనుచితంగా మాట్లాడిన సీఐ విషయంలో ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. పోలీసులే అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రజలను వేధించడం సిగ్గుచేటని మండిపడ్డారు. మచిలీపట్నం నియోజకవర్గంలో ఇళ్ల కూల్చివేతలకు బందోబస్తుగా వచ్చిన పోలీసులు, రిక్విజిషన్ లెటర్లు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని వైయస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. కొంతమంది అలాంటి అవినీతి పోలీసుల కారణంగా పోలీస్ వ్యవస్థ ప్రజల్లో చులకన అయ్యిందని వివరించారు.

వారు ఇంకా ఏమన్నారంటే...

### కూల్చేసిన ఇళ్లకు రిక్విజిషన్ లెటర్లు చూపించండి - పేర్ని వెంకట్రామయ్య(నాని), మాజీ మంత్రి

పోలీసు హక్కుల సంఘం నాయకుడిగా జైపాల్ మాకు నీతులు చెప్పి, ఆయన నీతి తప్పితే ఎలా? వైయస్సార్సీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పేర్ని కిట్టును ఉద్దేశించి సీఐ మాట్లాడిన మాటలను ఎలా సమర్థించుకుంటాడో చెప్పాలి. మీ గవర్నమెంట్లో ఇళ్లు కొట్టేశారని సీఐ మాట్లాడటం తప్పు కాదా? ఆయన ఇక్కడుండి చూశాడా? పోలీస్ అధికారిగా ఉంటూ రాజకీయ నాయకుడిగా మాట్లాడటం ఏమిటి? ఉద్దేశపూర్వకంగా కవ్వింపు చర్యలకు దిగిందిగాక దాన్ని సమర్థించుకుంటూ ప్రెస్మీట్ పెట్టడం సిగ్గుచేటు. మంత్రి కొల్లు రవీంద్ర ఎన్నోసార్లు పోలీస్ అధికారులను తిడితే ఈ జైపాల్ ఎందుకు ఖండించలేదు? తెలుగుదేశం పార్టీ నాయకుల దోపిడీలు, దురాగతాల నుంచి కాపాడటమే నా పని. ఇది మీకెందుకు గిట్టడం లేదో అర్థంకావడం లేదు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, జైలుకే పంపినా వైయస్సార్సీపీ నాయకుడిగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా. ఈ పోరాటం ఆపే ప్రసక్తే ఉండదు. దుర్మార్గాలకు వంతపాడుతున్న కొంతమంది పోలీసులను హెచ్చరిస్తుంటే జైపాల్ గారు ఎందుకు ఉలిక్కిపడుతున్నారో. కోరినట్టుగా పోస్టింగులు రావని అంటున్న జైపాల్ గారు, కూటమి ప్రభుత్వం వచ్చాక పామర్రులో జాయిన్ అయిన వెంటనే ట్రాన్సఫర్ అయిన సీఐ గురించి తెలియదా? కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల లెటర్లు లేకుండా పోస్టింగ్లు ఇవ్వడం లేదన్నది బహిరంగ సత్యం. ఆయన కాదని చెప్పగలరా? టీడీపీ నాయకులకు తొత్తులుగా మారి తప్పులు చేస్తున్న పోలీసులనే హెచ్చరించాను తప్ప, నిజాయితీ గల అధికారులను గౌరవిస్తూనే ఉన్నా. పోలీసులు ప్రజలను ఇబ్బంది పెడుతున్నా చూస్తూ కూర్చోవాలా? పోలీసు బందోబస్తు కావాలని మున్సిపల్ శాఖ అభ్యర్థిస్తూ రాసిన రిక్విజిషన్ కాపీ మీద ఉన్న కమిషనర్ సంతకం చూస్తే నిజమా కాదా అనే అనుమానం కలుగుతోంది. కుమ్మరిగూడెంలో తెల్లవారుజామును కూల్చేసిన రెండు వందల ఇళ్లను, బందరులో 600 బడ్డీ కొట్లు పోలీస్ బందోబస్తుతో నేలమట్టం చేశారు. వాటికి సంబంధించిన రిక్విజిషన్ కాపీ ఉంటే చూపించాలి. హత్యాయత్నం అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేసిన నర్సింగ్ విద్యార్థిని సుప్రియకి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్ ఇప్పటివరకు ఎందుకు రిలీజ్ చేయలేదు? పోలీసులు తప్పు చేయనప్పుడు స్టేషన్ ఫుటేజ్ ఇవ్వడానికి ఎందుకు భయం? అవినీతి పోలీసుల కారణంగా పోలీస్ వ్యవస్థ గౌరవం కోల్పోతుంది.

### బరితెగిస్తున్న సీఐపై చర్యలు తీసుకోవాలి - కైలే అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోంది. రాజకీయంగా తమతో విభేదించే వారి మీద దాడులు చేయడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం, ప్రతిఘటిస్తే ప్రాణాలు తీయడం సర్వసాధారణ విషయంగా మారిపోయింది. ప్రభుత్వ వైఫల్యాలను వ్యతిరేకించే వారిని, కూటమి నాయకుల తప్పులను ప్రశ్నించే వారిని ప్రశాంతంగా బతకనీయడం లేదు. మచిలీపట్నంలో అక్రమంగా ఇంటిని కూల్చివేస్తుంటే మా నాయకుడు పేర్ని కృష్ణమూర్తి బాధితులకు అండగా నిలబడి అడ్డుకున్నారు. బాధితులను పరామర్శిస్తుంటే భారీ ఎత్తున పోలీసులను అక్కడికి పంపించి భయానక వాతావరణం సృష్టించారు. అన్యాయంగా ఇళ్లను కూల్చడం తప్పని ప్రశ్నించినందుకు సీఐ పరమేశ్వరరావు కలగజేసుకోవడమే కాకుండా మీ ప్రభుత్వంలో కూడా ఇలాగే జరిగింది అంటూ రాజకీయ నాయకుడిగా మాట్లాడటం హేయం. అంతేకాకుండా పీక్కోండి అంటూ అసభ్యంగా మాట్లాడటం సిగ్గుచేటు. ఇదే పరమేశ్వరరావు వైయస్సార్సీపీ ప్రభుత్వం ఉండగా కంకిపాడులో ఎస్సైగా పనిచేసేవాడు. గ్రామాల్లో పేకాట శిబిరాలను ప్రోత్సహిస్తున్నాడనే కారణంతో ఆయన్ను గత ప్రభుత్వంలో సస్పెండ్ కూడా చేయడం జరిగింది. కూటమి నాయకుల అడుగులకు మడుగులొత్తే కొంతమంది పోలీసుల మాటలు నమ్మి, వాస్తవాలను తెలుసుకోకుండా ఎస్పీ ప్రెస్నోట్ లు రిలీజ్ చేయడం శోచనీయం. పీక్కోండి అన్న సీఐ వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలి. చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోకపోగా కనీసం వారిని అదుపులో పెట్టడం లేదు. పోలీసులే టీడీపీ నాయకుల మాదిరిగా వ్యవహరిస్తున్న తీరుకు సిగ్గుపడాలి.

### సీఐని తక్షణం సస్పెండ్ చేయాలి- సింహాద్రి రమేష్, మాజీ ఎమ్మెల్యే

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం. సీఐ మాట్లాడిన దిగజారుడు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి ఎస్పీ సమర్థించేలా వ్యవహరిస్తున్నారు. పోలీసులతో ప్రెస్మీట్ పెట్టించి అబద్ధాలను నిజం చేసే ప్రయత్నం చేస్తున్నారు. కానీ సంఘటన స్థలంలో ఉన్నవారితోపాటు వీడియోలు చూసినవారంతా సీఐ దిగజారుడు ప్రవర్తనపై మండిపడుతున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకుడి పట్ల సీఐ వ్యవహరించిన తీరు మరీ వివాదాస్పదంగా ఉంది. పీక్కోండి అంటూ రెచ్చగొట్టేలా మాట్లాడిన సీఐని తక్షణం సస్పెండ్ చేయాలి.

### పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారు- ఉప్పాల రమేష్ (రాము), పెడన నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వకర్త

జనసేన నాయకుడి ఇంటిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులను అడ్డం పెట్టి మున్సిపల్ అధికారులు కూల్చివేస్తుంటే మా నాయకుడు పేర్ని కిట్టు ప్రతిఘటించారు. చట్టప్రకారం వ్యవహరించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ సందర్భంగా సీఐ వ్యవహరించిన తీరు జుగుప్సాకరంగా ఉంది. పోలీసు వ్యవస్థ గౌరవానికే మచ్చ తెచ్చేలా ఉంది. ఇదంతా వీడియోల సాక్షిగా క్లియర్గ కనిపిస్తోంది. అయినా ఇలాంటి వ్యక్తిని ఎస్పీ సస్పెండ్ చేయాల్సిందిపోయి వెనకేసుకురావడం దారుణం. పోలీసులే రాజకీయ నాయకులుగా, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం సిగ్గుచేటు.

### ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే కుట్ర - చక్రవర్తి, పెనమలూరు నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వకర్త

ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై నిలదీస్తుంటే ఈ ప్రభుత్వం ఓర్చుకోలేకపోతోంది. నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రశ్నించినందుకు మా పార్టీ నాయకుడు పేర్ని కిట్టుపై అసభ్య పదజాలంతో సీఐ రెచ్చిపోయాడు. పోలీసులే ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా వ్యవహరించారు. ఆయన్ను తక్షణం సస్పెండ్ చేయాలి. చేసిన అక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మా నాయకులపై అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన భయపడే ప్రసక్తే లేదు.

# దివిసీమ గాంధీకి రామకోటిపురం వాసుల నివాళి

## ఘనంగా ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు





**అవనిగడ్డ ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్థానిక వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి అవనిగడ్డ మండలం రామకోటిపురం గ్రామం నుంచి బొప్పన నందం, విశ్రాంత ఉద్యోగి బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, దేవస్థానం డైరెక్టర్ మత్తి శివపార్వతి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ప్రతినిధులు, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, కొండవీటి లోకేశ్వరరావు, రాజశేఖర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్లు మాదివాడ రత్నారావు, యలవర్తి రాజ నాగ మునేశ్వరరావు (చిన్నా), యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, కూటమి నాయకులు బండే రాఘవ, దేగల రాఘవ, ముళ్ళపూడి శ్రీనివాసరావు, పులిగడ్డ బాలు శ్రీనివాస్, ఆకుల సీతామహాలక్ష్మి, డైరెక్టర్ అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, నాయకులు మండలి రామ్మోహనరావు, లుక్కా వెంకట పిచ్చియ్య, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, గరికపాటి హరిబాబు, కొండవీటి గోవిందు, భోగాది బాలకృష్ణ, బడే సుబ్బారావు, నారేపాలెం శంకరరావు, గుగ్గిలం శ్యాంకుమార్, మొగల్ మురాద్ బేగ్, షేక్ బాబావలీ, బషీర్, సోమిరెడ్డి, అన్నపరెడ్డి రామదాసు, సిద్ధాబత్తుని హరినాథబాబు, బడే సుబ్బారావు, యాసం శ్రీరాములు, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, గుడివాక రాము, వాహేదుల్లా, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత కూరగాయల పంపిణీ

**జి కొండూరు లక్ష్యం న్యూస్;**

ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఉచిత కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ మోగులూరి ఎలీషా గారి ఆధ్వర్యంలో గ్రామంలో 200 కుటుంబాలకు దోసకాయలు, బంగాళదుంపలు, టమాటాలు, వంకాయలు, బెండకాయలు, ఉల్లిపాయలు, సొరకాయలు పంపిణీ చేయడం జరిగింది. ఏసుక్రీస్తు సర్వ మానవాళి పాపముల కొరకై కలువరి సిలువలో మరణించాడని, సమాధి చేయబడి మూడవ దినమున పునరుద్ధానుడై తిరిగి లేచాడని అన్నారు. ఏసుక్రీస్తు మనుషులందరి కొరకు మరణించిన శుక్రవారంను శుభశుక్రవారంగా, గొప్ప శుక్రవారంగా ప్రపంచమంతా పండుగ జరుపుకోవడం సంతోషమనిఅన్నారు. గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా అనేకమైన సేవా కార్యక్రమాలు జరిగించామన్నారు. రాష్ట్ర క్షేమం కొరకు, నాయకుల కొరకు, ప్రభుత్వ అధికారుల కొరకు, ప్రజలందరి క్షేమము కొరకు ప్రార్థించాలని తెలియజేశారు. ప్రపంచంలో ప్రస్తుత యుద్ధ వాతావరణము నుండి శాంతి వాతావరణం రావాలని ప్రార్థించారు .ఈ కార్యక్రమములో గ్రేస్ మినిస్ట్రీస్ సెక్రటరీ సుమలత, సభ్యులు అబ్రహాం, యోహాను, ప్రభుదాస్, రాము, హరీష్, ముఖేష్, ప్రేమ్ సాగర్, నాగరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి ఐఐటి ధన్ బాద్ సహాయ ఆచార్యులు అన్నవరపు చంద్రశేఖరరావు





**తాడేపల్లి ఏప్రిల్ 3 లక్ష్యం న్యూస్**

సైబర్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఐఐటి ధన్ బాద్ సహాయ ఆచార్యులు డాక్టర్ అన్నవరపు చంద్రశేఖరరావు ఐఐటి తాడేపల్లి యూనివర్శిటీ జరిగిన సెమినార్ లో సూచించారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ ఆదేశాలమేరకు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లోని వెబ్, నెట్ వర్క్, టెలీ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ జాగరూక్త దివాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన, అసోసియేట్ డీన్ డాక్టర్ పులి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధి సహాయ ఆచార్యులు, డాక్టర్ అన్నవరపు చంద్రశేఖరరావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు. సైబర్ నేరగాళ్ళు సామాన్య వ్యక్తుల నుంచి వ్యాపారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకుల వరకు ఎవర్నీ వదలకుండా మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో సందేశాలు, లింకులు చరవాణిలకు పంపుతున్నారని, పొరపాటున వాటిపై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలోని సొమ్ములు, విలువైన డేటాను చోరీ చేస్తున్నారని చెప్పారు. మనకు తెలియని, అనవసర లింకులను క్లిక్ చేస్తే ఫోన్లు హ్యాక్ అవ్వటంతోపాటు డేటా చోరీకి గురవుతుందన్నారు. సైబర్ నేరగాళ్ళు లేనిపోని ఆశలు చూపించి నేరాలకు పాల్పడుతున్నారని, ఆశపడితే లేనిపోని అనర్థాలకు గురవ్వాల్సి ఉంటుందని తెలిపారు. మోసాలకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా మనల్ని మనమే రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలో సైబర్ నేరాల వల్ల 8 ట్రిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని 2023లో అంచనావేశారని, ఇది 2026 నాటికి 10.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకోనుందని అంచనా అని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకునేలా యువతకు దిశానిర్దేశం చేయాలని వివరించారు. అనంతరం నిట్ ఆచార్యులు చంద్రశేఖరరావును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ శ్రీ ఫణి కృష్ణ కర్రి, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ చేబ్రోలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతిలో 'పదికి పది' లక్ష్యం.. ఇప్పటి నుండే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించండి!



**మచిలీపట్నం ఏప్రిల్ 3**

జిల్లాలో 9వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థుల పట్ల ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులకు సూచించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రత్యేక అధికారులతో విద్యార్థులకు చదువు నేర్పే విషయమై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను ఇదివరకు 9 వ తరగతి నుండి పదవ తరగతికి చేరుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేకించి ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చామన్నారు. ఆ ప్రకారంగా పాఠశాలల ప్రత్యేక అధికారులు ప్రధానోపాధ్యాయులతో కలిసి ఈనెల నాలుగో తేదీన గ్రామాల్లో పర్యటించి 10 లేదా 20 ఇళ్లు తిరిగి అక్కడ 9వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు ఉదయాన్నే 5 గంటలకు లేచి చదువుకుంటున్నారా లేదా విచారించాలని అవసరమైతే వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడి చదువుకునేలా పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతిరోజు ఆ విద్యార్థి ఉదయమే పాఠశాలలో జరిగే పాఠాన్ని ముందుగానే చదువుకొని పాఠశాలకు వెళ్లాలని ఆ తర్వాత ఇంటికి వచ్చాక అదే పాఠాన్ని మరల ఒకసారి చదువుకుంటే బాగా అర్థమవుతుందన్నారు. ఆ విధంగా విద్యార్థులు చదువుకుంటున్నారా లేదా విచారించాలన్నారు.

ఇలా ఒక నెల రోజుల పాటు విద్యార్థులు ఉదయమే లేచే అలవాటు చేసుకుంటే ఆ తర్వాత వారు అలానే చదువు కొనసాగిస్తూ ఫలితాలు బాగా వస్తాయన్నారు.

ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టరేట్ నుండి సందేశాలు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు

ఇప్పటికే 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల నుండి వారి పాఠ్యపుస్తకాలను తీసుకొని ప్రస్తుతం పదవ తరగతికి వచ్చిన విద్యార్థులకు అందజేసి వారు చదువుకునేలా చూడాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుని దగ్గర వారి తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థుల జాబితా ఉంటుందని, ఆ విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఇప్పటి నుండే సంప్రదించి చదువుకునేలా ప్రేరేపించాలన్నారు. అలా చేస్తే ఆ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు చెందే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు కనీస అభ్యాసం చెప్పేందుకు గ్రామాల్లో కొందరు వాలంటీర్లు ముందుకు వచ్చారని, వారిని మండల ప్రత్యేక అధికారులు సంప్రదించి అభినందించాలని, అటువంటి మూడవ గ్రేడ్ లో ఉన్న ఆ విద్యార్థులను మొదటి గ్రేడులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేయాలని వాలంటీర్లను కోరాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లా విద్యాధికారి సుబ్బారావు, ఎంఈఓ లు, మండల ప్రత్యేక అధికారులు ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# జి కొండూరు మండలంలోని గుడ్ ఫ్రైడే సందర్భంగా ...

**జి కొండూరు లక్ష్యం న్యూస్; ఎన్టీఆర్ జిల్లా**

జి కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు ఆయా గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు పై రోమన్ ప్రభుత్వం నిందారోపణలు చేసి ఆయనను శిలువ వేస్తారనీ క్రైస్తవ సోదరుల విశ్వాసం, నమ్మకం. దీనిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే రోజున సిలువలో ఏసుక్రీస్తు మరణిస్తారు. ఈ సంఘటనను స్మరించుకొని క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి వెలగలేరు, కవులూరు, వెల్లటూరు, చెవుటూరు, కుంటముక్కల, తదితర చర్చిలలోని సంఘ కాపర్లు, ఫాదర్లు ,పాస్టర్లు, వివరిస్తారు. జి కొండూరు సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ యూ. ఏసుదాసు ప్రత్యేక బోధనలు






ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణా, దయ జాలి, సోదరా బావ ముప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఆయన కోరారు. జి కొండూరులోని ఆర్.సి.యం చర్చి ఫాదర్ ఎం తామస్ కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రైస్త సోదరులు ,సంఘ పెద్దలు ,స్త్రీలమైత్రి సభ్యులు యూత్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామి వారి చిన్న రథోత్సవం లో పాల్గొన్న ప్రత్తిపాటి వెంకట కుమారి









**చిలకలూరిపేట, ఏప్రిల్ - 03, (లక్ష్యం న్యూస్)**

పట్టణంలో వేడుకగా జరుగుతున్న శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం చిన్న రథం తిరుణాల ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకట కుమారి విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం, వెంకట కుమారి స్వయంగా శ్రీరాములవారి ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రేమ - ఐక్యత - క్షమాభావం అనే ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవుల కు ఎంతో ముఖ్యం.

- విచారణ గురువులు పూదోట తోమస్ స్టాటన్.
- వైభవంగా పునీత చిన్న తెరేజమ్మ దేవాలయం నందు గుడ్ ఫ్రైడే వేడుకలు.
- ఏసుక్రీస్తు,భటుల వేషధారణలతో తూర్పు మాలపల్లి నందు 14 స్థలాల వద్ద ప్రార్థన కార్యక్రమాలు.
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పునీత చిన్న తరేజమ్మ దేవాలయం సంఘస్తులు.
- ఘనంగా బలిపూజ కార్యక్రమం.



**చిలకలూరిపేట,ఏప్రిల్-03, (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని పెదనందిపాడు రోడ్డు లో ఉన్న పునీత చిన్న తెరేజమ్మ దేవాలయం నందు మంచి శుక్రవారం ను పురస్కరించుకొని ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఆరాధన,స్లేవా మార్గం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వివరాల్లోకి వెళితే శుక్రవారం ఉదయం నుంచే విశ్వాసులు పెద్ద సంఖ్యలో పునీత చిన్నతరేజమ్మ దేవాలయం కు చేరుకుని ఆరాధన, ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం తూర్పు మాలపల్లి పురవీధులలో ఏసుక్రీస్తు,

భటుల వేషధారణలతో ఏసు క్రీస్తు అనుభవించిన బాధలను స్మరించుకుంటూ వే ఆఫ్ ది క్రాస్ కార్యక్రమం ను ఎంతో భక్తి శ్రద్ధలతో 14 స్థలంల వద్ద ఏసు క్రీస్తు తన త్యాగం, ప్రేమ, క్షమాభావాన్ని ప్రతిబింబించే సంఘటనలను విశ్వాసులకు వివరిస్తూ ప్రార్థనలు చేశారు. ప్రతి స్థలం వద్ద విశ్వాసులు గాఢమైన భక్తితో పాల్గొని యేసు క్రీస్తు చూపించిన ప్రేమ, సహనం, త్యాగం గురించి మననం చేశారు. ఈ సందర్భంగా సర్వమానవులకు ప్రేమ, ఐక్యత, క్షమాభావం అనే యేసు క్రీస్తు బోధనలు ఎంతో ముఖ్యమని విచారణ గురువులు పూదోట తోమస్ స్టాటన్ వివరించారు. సమాజంలో అందరూ ప్రేమతో, సహకారంతో జీవించాలని సందేశం ఇచ్చారు. తదనంతరం పునీత చిన్న తేజమ్మ దేవాలయంలో

పవిత్ర బలి పూజ కార్యక్రమం (హోలీ మాస్) నిర్వహించబడింది. విశ్వాసులు ప్రార్థనలలో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. తదనంతరం

పునీత చిన్న తేజమ్మ చర్చి ఆధ్వర్యంలో భక్తులకు, సంఘ ప్రజలకు రుచికరమైన విందు ఏర్పాటు చేశారు. విశ్వాసులు ఆనందంగా విందులో పాల్గొని పరస్పరం ప్రేమ, స్నేహ భావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్రదర్ లోకేష్ (చర్చి చిన్న ఫాదర్), సంఘ పెద్దలు, మరియదళ సభ్యులు, తెరిస్సా యూత్ సభ్యులు, చార్లెస్ కాన్వెంట్ సిస్టర్స్, పునీత చిన్న తేజమ్మ దేవాలయం సంఘస్తులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా బొమ్ము వెంకటరమణ సేవలు అభినందనీయం

## అభినందన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




**జి కొండూరు లక్ష్యం న్యూస్**

ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ గా బొమ్ము వెంకటరమణ అందించిన సేవలు అభినందనీయం అని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. పదవీ బాధ్యతలు చేపట్టి ఐదేళ్లు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా నిర్వహించి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. పదవి చేపట్టినాటి నుండి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి బొమ్మ రమణ ను ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ జర్నలిస్టులతో ముఖ్య సమావేశం

**- రిజర్వేషన్ సాధించకపోతే రాజీనామాకు సిద్ధం:**

**- ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్. ఏప్రిల్. 03 (లక్ష్యం ప్రతినిధి)**

తెలంగాణలో ముదిరాజ్ సమాజం ఎదుర్కొంటున్న రిజర్వేషన్ సమస్యలు పరిష్కరించకపోతే తాను మంత్రి వాకిటితో కలిసి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పష్టం చేశారు.

శుక్రవారం హైదరాబాద్ బోయిగూడలో జరిగిన రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అత్యవసర సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమన్వయ కమిటీ ఏర్పాటు అవసరం, బీసీ-డి నుంచి బీసీ-ఏ లోకి వర్గీకరణ వ్యూహాలు, కోకాపేటలో ముదిరాజ్ భవన నిర్మాణం, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం తర్వాత ముదిరాజ్ సమాజ అభివృద్ధికి ఎంతో కృషి జరిగినప్పటికీ, ఐక్యత లోపించడం వల్ల ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. ప్రస్తుతం అనేక సంఘాలు ఏర్పడి కులాన్ని విభజిస్తున్నాయని, అందుకే అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సమన్వయ కమిటీ అత్యవసరమని తెలిపారు. ఇటీవల ఈటెల, కాసాని, బండ ప్రకాష్, మంత్రి వాకిటి వంటి నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సర్పంచుల సన్మాన కార్యక్రమం నిర్వహించామని గుర్తుచేశారు. త్వరలో మీడియా, న్యాయ, మహిళ, యువజన విభాగాలతో సమగ్ర సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కోకాపేటలో ముదిరాజ్ భవనానికి స్థలం ఉన్నప్పటికీ నిధుల కొరత ఉందని, సమాజం సహకరిస్తే నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులతో



ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రిజర్వేషన్ సాధనలో న్యాయపరమైన అడ్డంకులు తొలగించాల్సిన అవసరం ఉందని సూచించారు. సమన్వయ కమిటీని నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏర్పాటు చేసి, స్పష్టమైన కార్యాచరణ



రూపొందించాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి, మీడియా హబ్ ఏర్పాటు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో భారీ బహిరంగ సభ నిర్వహించి, సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చింతల నిలకంఠం ముదిరాజ్, బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, బలరాం ముదిరాజ్, మేడ్చల్ జిల్లా జర్నలిస్ట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సుగ్రీవ్ ముదిరాజ్,కాసాని రంజిత్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, పాండురంగం ముదిరాజ్, జే.శివ, ఎన్. శివ,బిక్షపతి ముదిరాజ్, బాబు ముదిరాజ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమరావతి బిల్లు పార్లమెంటులో నెగ్గిన సందర్భంగా సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు



**చిలకలూరిపేట,ఏప్రిల్ - 03, (లక్ష్యం న్యూస్ )**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బిల్లు ద్వారా ఆమోదం పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చుతూ తమ ఆనందోత్సాహాలను వెలిబుచ్చారు. అలాగే క్యాంపు కార్యాలయం వద్ద విజయోత్సవ కేక్ ను కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.వేలాది ఎకరాలు భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతుల కల ఫలించిన ఈ రోజును ప్రతి ఒక్కరూ ఒక పండుగలా జరుపుకోవాలని, ఒకే రాష్ట్రం - ఒకే రాజధాని అన్న నినాదానికి యావత్తు భారత దేశం లోని అన్ని రాష్ట్రల నుండీ సంపూర్ణ మద్దతు లభించిందని ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మురుకొండా మల్లి బాబు, రాష్ట గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల వెంకట రమణ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జరీనా సుల్తానా, మిరియాల రత్నకుమారి, అమర రమాదేవి, పోపూరి లక్ష్మి,అనిత బాయి, జంగా సుజాత,కొత్త కుమారి,కనమర్లపూడి లక్ష్మీ తిరుమల,చేమిటిగంటి పార్వతి , కూనలా ప్రేమిలా, యదాల సుజాత పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

## క్రైస్తవ మతం విశ్వాసంలో అత్యంత పవిత్రమైన రోజుల్లో ఒకటి మంచి శుక్రవారం రెవరెండ్ ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్..



**మైలవరం ఏప్రిల్ 3 లక్ష్యం . ప్రతినిధి.**




మైలవరం లోని స్థానిక ఆర్సిఎం విచారణ సంఘంలో పరిధిలోని 16 సంఘాల విశ్వాసుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ క్రైస్తవ మత విశ్వాసంలో అత్యంత పవిత్రమైన రోజుల్లో ఒకటైన మంచి శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని ఏసుప్రభు మానవాళి పాప విమోచన కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన రోజుగా గుర్తించబడుతుందని తెలిపారు. ఏసుప్రభు జీవితం మొత్తం ప్రేమ, కరుణ,దయా,జాలి, త్యాగం, విలువలతో నిండి ఉంటుందని ఏసుప్రభు బోధనలు మానవత్వానికి మార్గదర్శకాలు శత్రువులను కూడా ప్రేమించాలి క్షమించాలి అనే సందేశాలు నేటి సమాజానికి మార్గ నిర్దేశం చేస్తూనే ఉన్నాయని ఆయన ఈ మంచి శుక్రవారం ఒక మతానికి పరిమితం కాదని ప్రతి మనిషి జీవితానికి వర్తించేదని ఏసుప్రభు చూపిన ప్రేమ మనిషి మనిషిని ఎలా చూడాలో నేర్పుతుందని కరుణ అనేది బలహీనత కాదని అది గొప్ప శక్తి అని ప్రభు జీవితం తెలియజేస్తుందని తనను హింసించిన వారిని క్షమించిన ఆయన మనసు మనలోని ద్వేషం, కోపం, అసూయలను ,విడిచి పెట్టాలని సూచిస్తుందని సర్వ మానవాళికి

పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు ఏ తప్పు చేయకుండానే నింద, ఆరోపణలతో, సిలువలో మరణించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన

గురువు రెవరెండ్ ఫాదర్ జోజి రెడ్డి మాట్లాడుతూ

సర్వలోక మానవాళి రక్షణ కొరకై యేసు సిలువపై మరణించారని హితవు పలికారుసిలువపై ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలను అతిథి గురువు రెవ“ఫాదర్ జోజిరెడ్డి వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు గుడ్ ఫ్రైడేని పురస్కరించుకుని మైలవరం విచారణ పరిధిలోని 16 సంఘాల విశ్వాసులు వందలాది మందితో మైలవరం పురువీదుల్లో పాదయాత్రతో కూడి 20 అడుగుల సిలువను మోస్తూ స్థానిక వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఏసుక్రీస్తు 2026 సంవత్సరాల కిందట కపాలకొండ మీద భారమైన సిలువ ప్రమానును మోసిన విధానాన్ని, 14 స్థలాల ఘట్టాలను ధ్యానిస్తూ, సిలువ పాటలను విశ్వాసులు ఆలపిస్తూ ముందుకు సాగారు. సిలువ మరణం ద్వారా సర్వ మానవాళికి క్షమాపణ, త్యాగం, శత్రువులను ప్రేమించడం, ద్వేషాన్ని వీడి సేవ చేయడం, పుణ్యమార్గంలో జీవించడం ఏసుక్రీస్తు నేర్పించారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్ అర్పిత మేరీ, ఉష,

ఉపదేశకులు, సంఘపెద్దలు, మరియదళ సభ్యులు, మదర్ థెరిస్సా యూత్ సభ్యులు, దీక్షాపరులు, 16 సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

## ఆక్స్ఫర్డ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఏప్రిల్ 3 (లక్ష్యం న్యూస్)**

నియోజకవర్గం, గణపవరం గ్రామంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థుల నృత్య ప్రదర్శనలను తిలకించి, వివిధ రంగాల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందచేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా స్కూల్ను సక్సెస్ గా నడిపిస్తూ, నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న స్కూల్ అధ్యాపక బృందాన్ని మెచ్చుకున్నారు, తల్లిదండ్రుల యొక్క నమ్మకాన్ని, వారి కలలని నిజం చేస్తూ, పిల్లలలో ఉన్న సృజనత్మాకతను వెలికి తీయడంలో ఆక్స్ఫర్డ్ యాజమాన్యం సక్సెస్ సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట రాజా రమేష్, నవతరం పార్టీ నాయకులు రావు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, కందుల రమణ, బత్తినేని శ్రీనివాసరావు, గంగా శ్రీనివాసరావు, వలేటి హిమవంతరావు, పెంట్యాల శేషయ్య, హుస్సేన్ దాదా, పిల్లి కోటేశ్వరరావు, స్కూల్ యాజమాన్య సిబ్బంది, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లతో పాటు..వీధుల శుభ్రతా ప్రజల బాధ్యతే

### - మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి



- ఇంటిలోని చెత్తను వీధుల్లో పడేయడం పెద్ద తప్పు.
- ప్రజలు విధిగా చెత్తసేకరణ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి.
- స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సాకారం.. ప్రతి ఒక్కరి బాధ్యత.

**చిలకలూరిపేట,ఏప్రిల్ - 03 (లక్ష్యం న్యూస్ )**

ప్రజలు తమ ఇళ్లతో పాటు వీధులు, రోడ్లను కూడా శుభ్రంగా ఉంచాలని, అది తమ బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచించారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట మండలం రామచంద్రాపురంలో రూ.3.58 లక్షలతో నిర్మించిన చెత్తసంపద తయారీ కేంద్రాన్ని, రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్డు, డ్రెయిన్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొని, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశమయని, అది నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, రాష్ట్ర పౌరులుగా మనందరం మన నాయకుడి గొప్ప ఆలోచనల్ని గౌరవించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను విధిగా పారిశుధ్య కార్మికులు, చెత్తసేకరణ వాహనాలకే అందించాలని, అప్పుడే అందరి ఇళ్లతో పాటు.. మన గ్రామం, రాష్ట్రం శుభ్రంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, రైతు అధ్యక్షులు అంబటి సొంబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి జాకోబు రాజు, టీడీపీ నాయకులు చిగురుపాటి రాజా, మాజీ సర్పంచి శంకర్ రావు, కమ్మ సాంబశివరావు, గుత్తికొండ సాంబశివరావు, సుబ్బారావు, యేసు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
శనివారం 4-4-2026

# కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 3, లక్ష్యం న్యూస్:-**

ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కద 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంట్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

# చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

తిరుపతి, ఏప్రిల్ 3, లక్ష్యం న్యూస్:-

ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనునమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను కర్ణాటక నుంచి వచ్చే భారీ వాహనాలు తమిళనాడులోని పోర్టుకు చేరుకునేందుకు వీలుగా నిర్మించారు. ఈ హైవేలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర మాత్రమే ఉంటాయి.నగరి, ఎస్ఆర్‌పురం, అనుపల్లె, అరతల, నరసింహాపురం, పల్లిపట్టు, ఊతుకోట, కుమారరాజపేట, వీరకావేరిరాజపురం, పొందవాక్కం దగ్గర ఇంటర్ చేంజ్‌లు ఉంటాయి. ఈ హైవే దాదాపుగా పనులన్నీ పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి వాహనాలను అనుమతించనున్నారు. ఈ గచిత్తూరు- తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్ని 2022లో రూ.4వేల అంచనా వ్యయంతో నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి కనెక్ట్ చేశారు. ఈ హైవేతో చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట దక్కింది.బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కూడా చిత్తూరు మీదుగా వెళుతోంది. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి.కోట మధ్య రాకపోకలకు అనుమతించారు. మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లోపు ఆ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు.. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె, బంగారుపాళ్యం మండలం మొగిలి, గుడిపాల మండలం రామాపురం దగ్గర ఉన్నాయి.

# రాంగ్ ట్రాక్ లో తమ్ముళ్లు.. దారికి తెచ్చే పనిలో సీఎం

గుంటూరు, ఏప్రిల్ 3, లక్ష్యం న్యూస్:-

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టకుండా, ఎమ్మెల్యేల పనితీరుపై నిఘా పెట్టడమే కాకుండా వారికి మానసిక వికాస తరగతులు నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ ధ్యానం, యోగా వంటి శిక్షణల తర్వాత కూడా ఎమ్మెల్యేల తీరు మారకపోతే, కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టమైన సంకేతాలు పంపారు.ప్రస్తుత రాజకీయాల్లో కేవలం గెలిస్తే సరిపోదు, ప్రజల ముందు ఎలా ప్రవర్తిస్తున్నామనేది కూడా ముఖ్యమని చంద్రబాబు నమ్ముతారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలందరికీ ప్రొఫెషనల్ ట్రైనర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కంటే కూడా నాయకుల ప్రవర్తనే ఎన్నికల్లో కీలకం కానుందని, అందుకే ఎమ్మెల్యేలు తమ బాడీ లాంగ్వేజ్ ను మార్చుకుని, అధికారులతో కలిసి పనిచేయాలని అధిష్టానం నిర్దేశించింది. ఈ మెడిటేషన్ మంత్రం ఎంతవరకు ఎమ్మెల్యేలలో మార్పు తెస్తుందో వేచి చూడాలి.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కరీంనగర్‌లక్ష్యం న్యూస్:-

కరీంనగర్ - పెద్దపల్లి బైపాస్ బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుకనుంచి ఢీకొట్టింది. ఘటనలో కారులో వున్న ఇద్దరు మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. మరోక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో నలుగురు ప్రయాణికులు వున్నారు. గాయాపడిని వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి కొత్తగా ఏడు రైల్వేస్టేషన్లు

విశాఖపట్నంలక్ష్యం న్యూస్:-

విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్కు తూర్పు కోస్తా రైల్వే జోన్లోని ఖుర్దా డివిజన్ పరిధిలోని 7 రైల్వేస్టేషన్లను కలిపారు. ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఉన్న 7 రైల్వేస్టేషన్లను దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి బదిలీచేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు 7 రైల్వేస్టేషన్లను దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి మారుస్తూ విడుదల చేసిన రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# మీ కృషి అమరావతి చరిత్రలో మరవలేనిది షరీఫ్ బాయ్

నాటి మీ నిర్ణయమే నేటి అమరావతికి ప్రాణం పోసింది

అమరావతి చరిత్రలో మీ పేరు అజరామజరం

ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ అఫ్సర్




**జి కొండూరు లక్ష్యం న్యూస్ ;**

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి, నాడు ప్రతిపక్షాల ఒత్తిడికి వెరవకొండ కౌన్సిల్ చైర్మన్ హోదాలో అహ్మద్ షరీఫ్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం నేడు అమరావతి రాజధాని కి ప్రాణం పోసింది... ఎన్ని కుట్రలు చేసినా అమరావతి పేరును చరప లేక పోయారు... లోక్ సభ లో అమరావతి బిల్లు ఆమోదం పొందడంతో రాష్ట్ర రాజధానిగా అమరావతి చరిత్రలో అహ్మద్ షరీఫ్ పేరు అజరామ్రంగా నిలిచిపోతుంది. పార్టీ విధేయత...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గా తమ అమూల్యమైన సేవలు అందించిన గౌరవనీయులు మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ గొప్ప నాయకులు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన గొప్ప ఉదాహరణ. నమ్మినదాన్ని ఆచరణలో పెట్టటానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగే నిఖార్సైన తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ అహ్మద్ షరీఫ్. వై సి పి ప్రభుత్వం అనాలోచితంగా, లోపభూయిష్టమైన మూడు రాజధానుల బిల్లును శాసనసభలో ఆమోదింప చేసుకుని, మండలిలో ప్రవేశపెట్టి దానిని ఆమోదింప చేసుకోవటానికి చేసిన దుర్మార్గపు ప్రయత్నాలను అడ్డుకుని, బెదిరింపులు లెక్కచేయక కఠోర పరిస్థితులను ప్రశాంత వదనంతో, సామరస్యంతో దృఢ చిత్తంతో బిల్లును సెలెక్ట్ కమిటీ కి పంపటం ద్వారా కొడగట్టి పోతున్న అమరావతి దీపాన్ని తన రెండు చేతులు అడ్డుపెట్టి నిలబెట్టిన ధీశాలి శ్రీ అహ్మద్ షరీఫ్. ఒక పరిణిత రాజకీయ నాయకుడి గానే కాకుండా ముస్లిం సోదరుల ప్రతినిధిగా, రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడే వ్యక్తి గా, పరిపూర్ణమైన నాయకుడు అహ్మద్ షరీఫ్ భాయ్ ని ఈ శుభ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వారిని కలిసి మాజీ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ హాఫీజ్ రహమాన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ మాబూద్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో మరియు అమరావతి ప్రజల గుండెల్లో మీ స్థానం ఎప్పటికీ నిలిచిపోతుంది... హాట్సాఫ్ షరీఫ్ బాయ్.

# అమరావతిపై జగన్ దొంగనాటకాలు, కపట వేషాలకు మోదీ, చంద్రబాబు తెరదించారు

## మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

- పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చి, రైతుల త్యాగాలకు సార్థకత చేకూర్చారు.
- మావిగన్ ప్రతిపాదనతో జగన్ దేశవ్యాప్తంగా నవ్వులపాలయ్యారు.
- రాజధానికి రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్, వైసీపీ దుష్ప్రచారమే.
- అజ్ఞానం, అహంకారంతో చంద్రబాబు ఆలోచనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైసీపీ శాశ్వతంగా కనుమరుగవడం ఖాయం.
- సీఎం శనగల కొనుగోళ్ల అభ్యర్థనపై కేంద్రం తక్షణమే స్పందించాలి.
- ఎన్.హెచ్.167 ఏ డిజైన్ లోపాలు సరిచేసి, ప్రాణ నష్టం నివారించాలని ఎంపీ, తాను సంబంధిత అధికారుల్ని కోరాం
- ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించి, విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి.


















**చిలకలూరిపేట, ఏప్రిల్ - 03 (లక్ష్యం న్యూస్ )**

ప్రజా రాజధానిపై పగబట్టిన జగన్ దొంగనాటకాలు, కపట వేషాలకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు పూర్తిగా తెరదించారని, అమరావతి నిర్మాణ భద్రత, భవిష్యత్ పై ప్రజల నమ్మకానికి పూర్తి రక్షణ కల్పించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమినాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం అమరావతి చట్టబద్ధత నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి, స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి, వారికి తినిపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పలు ప్రధానాంశాలపై స్పష్టత నిచ్చారు.

### మావిగన్ తో జగన్ జాతీయస్థాయిలో నవ్వులపాలు

లోక్ సభ, రాజ్యసభల్లో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చకు అన్నిపార్టీలు ఏకగ్రీవంగా మద్దతిస్తే, జగన్ మాత్రం మతిస్థిమితం లేని వాడిలా ప్రవర్తించి, మావిగన్ ప్రతిపాదనతో జాతీయస్థాయిలో నవ్వుల పాలయ్యాడని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. ప్రపంచం గర్వించేలా చంద్రబాబు నిర్మించ తలపెట్టిన అమరావతిపై విద్వేషం చిమ్మిన ఏకైక నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. భవిష్యత్ లో జగన్ లాంటి నియంత్రత్వ, అవకాశ వాద రాజకీయ నాయకులు అమరావతి కేంద్రంగా ఎలాంటి దుష్టరాజకీయాలు చేయకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చరిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టి, ఆంధ్రుల కలల సాకారానికి బీజం వేశాయన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ చారిత్రాత్మక నిర్ణయం పెట్టుబడిదారులకు గట్టి భరోసా ఇవ్వడంతో పాటు, రైతుల త్యాగాలకు సార్థకత చేకూర్చిందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాజధాని ప్రాంతవాసులతో పాటు, ప్రజలు ఇకపై అమరావతిపై ఎలాంటి భయాందోళనలు లేకుండా నిశ్చింతగా ఉంటారన్నారు.

### రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్, వైసీపీ దుష్ప్రచారమే

రాజధాని నిర్మాణానికి చంద్రబాబు రూ.2లక్షల కోట్లు వెచ్చిస్తున్నారన్నది జగన్ దుష్ప్రచారమేనని, వైసీపీనేతలు వాస్తవాలు తెలిసీ, తెలియనట్లు నటిస్తూ, అజ్ఞానం, అవివేకం, అహంకారంతో మాట్లాడుతున్నారని ప్రత్తిపాటి అసహనం వ్యక్తంచేశారు. సెల్ఫ్ సస్టెయినబుల్ ప్రాజెక్ట్ అయిన అమరావతికి బడ్జెట్లో కూడా ప్రభుత్వం రూపాయి నిధులు కేటాయించలేదని, అలాంటప్పుడు ప్రజలసొమ్ముతో నిర్మిస్తున్నారని ఎలా చెబుతారన్నారు. చంద్రబాబు ఆలోచనలు, ఆకాంక్షలకు, ప్రజల నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నవైసీపీ త్వరలోనే కనుమరుగవుతుందని ఆయన చెప్పారు.

### ఎన్.హెచ్-167ఏ డిజైన్ లోపాలపై తాను, ఎంపీ అధికారులతో మాట్లాడాం.

జాతీయ రహదారి (ఎన్.హెచ్-167ఏ) నిర్మాణంలోని లోపాలు, ముఖ్యంగా సరైన చోట అండర్ పాస్ లు నిర్మించనందున ప్రమాదాల వల్ల 7,8 మంది చనిపోయినట్టు పసుమర్రు గ్రామస్తులు తనకు తెలియచేశారని ప్రత్తిపాటి వివరించారు. వింజనంపాడు, అనంతవరం మార్గాలకు వెళ్లే క్రమంలో సరైన చోట అండర్ పాసులు లేనందువల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని వారు చెప్పారన్నారు. సమస్య తీవ్రతను గమనించి, తాను, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని, వెంటనే నిర్మాణ లోపాలను సవరిస్తూ, తాజాగా అంచనాలు రూపొందించాలని అధికారులకు స్పష్టంగా తెలియచేశామని ప్రత్తిపాటి తెలిపారు.

### సీఎం అభ్యర్థనపై కేంద్రం వెంటనే స్పందించాలి

నియోజకవర్గంలో శనగలు, మొక్కజొన్నల కొనుగోళ్ల సమస్యపై అధికారులతో మాట్లాడినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 94,500 టన్నుల శనగలు కొన్నారని, ఇంకా 4 లక్షల టన్నులకు పైగా సరుకు నిల్వ ఉందని, మొత్తం కొనుగోళ్లు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు. రైతుల ఇబ్బందులు గ్రహించే సీఎం, నేడు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాశారని, సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి లేఖపై, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మద్దతు ధరకే రైతుల వద్ద ఉన్న శనగలు, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి కోరారు.

### క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు..

త్యాగం, కరుణ, ప్రేమ, దయలతో కూడిన ఏసు ప్రభువు మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, ఆ కరుణామయుని ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని ప్రత్తిపాటి అభిలషించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రైతు నాయకులు అంబటి సోంబాబు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, రూరల్ సీఐ సుబ్బానాయుడు, కరెంట్ డిఇ అశోక్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO